www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 161 శనివారం, మార్చి 07, 2026, పేజీలు - 12 వెల: 2/-


Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## 9నుంచి పార్లమెంట్ రెండో దశ సమావేశాలు

ఈ సమావేశాల్లోనే స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు



2లో

## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

### - లొంగిపోవాల్సిందేనన్న ట్రంప్



**వాషింగ్టన్,మార్చి 6 :** ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ బేషరుతుగా లొంగిపోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా

మిగతా2లో...

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

### - కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీ




**న్యూఢిల్లీ,మార్చి 6 :** ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రానున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పంజాబ్, హర్యానా హైకోర్టు నుంచి జస్టిస్ లీసా గిల్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ

మిగతా2లో...

# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

- సోషల్ మీడియాతో పిల్లలు నష్టపోవడానికి వీల్లేదు
- అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటాం
- 25 నూతన పాలసీలతో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం
- 3 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం
- పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్
- లడ్డూ కల్తీ జరిగినా ఇంకా క్షమాపణలు చెప్పరా..?
- అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో సిఎం బాబు



**అమరావతి,మార్చి 6 :** రాష్ట్రంలో 13 ఏళ్లలోపు వారికి సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసే అంశంపై చర్చిస్తున్నామని ఏపీ శాసనసభలో ముఖ్య మంత్రి చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవడానికి వీల్లేదన్నారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనంపై ఐటీ శాఖ మంత్రి లోకేశ్ ఓ సిఫార్సు కూడా చేశారని సీఎం తెలిపారు. ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం ప్రసంగించారు.



సోషల్ మీడియా వల్ల పిల్లలు నష్టపోవద్దనే సంకల్పానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నారు. స్వప్రయోజనాల కోసం సాంకేతికతను ఉపయోగించుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని , దానికి బానిసై చెడుకు ఉపయోగిస్తే నాశనమవుతారని అన్నారు. 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని సూచన వచ్చిందని, వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని, 13-16 ఏళ్ల

మిగతా2లో...

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

- మీ అందరి మద్దతుతోనే గెలిచాం
- మాటలు, మూటలతో గెలిచి రాలేదు
- మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు
- వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా..
- మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 6 :** చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన

మిగతా2లో...

## టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ



2లో

# సివిల్స్ ఫలితాలు విడుదల

● సత్తాచాటిన తెలుగు అభ్యర్థులు ● అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్




**న్యూఢిల్లీ,మార్చి 6 :** సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్ ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్),

మిగతా2లో...



2లో

## నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,మార్చి 6 :** బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను నాచారం గుట్ట శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం ప్రతినిధులు కలిశారు. ఈ నెల 8 నుంచి 19 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ శుక్రవారం ఆహ్వాన పత్రికను , స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

మిగతా2లో...

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

● వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి ● సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,మార్చి 6 :** అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడ వైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు.

మిగతా2లో...

# మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

### కొత్వాల్ గూడ ఎకో పార్క్ ప్రారంభించిన సిఎం రేవంత్



**రంగారెడ్డి,మార్చి 6 :** మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘా టించారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్ గూడ ఎకో పార్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫామ్‌హౌస్‌లో ఉన్నవారికి పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. నేను సీఎం అయిన తర్వాత రేషన్ కార్డు ఇచ్చా. సన్నబియ్యం ఇచ్చా. ఫ్రీ బస్సు పథకం ఇచ్చా. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మహిళలంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని అన్నారు.

మిగతా2లో...

## లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

### నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి



2లో

శనివారం,
మార్చి 07, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

లోపు వారికి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. వీటితో 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు.రాష్ట్రంలో అభివృద్ధికి అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసి అవినీతిని కట్టడి చేశామని సీఎం చెప్పారు. జన్ విశ్వాస్ ద్వారా పాత చట్టాలను మారుస్తున్నామని.. దీనికి సంబంధించి బిల్లుకు కూడా శాసనసభ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. గత పాలకులు ఐదేళ్లలో 884 కి.మీ సీసీ రోడ్లు, 234 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేశారని ముఖ్యమంత్రి వివరించారు. 4,998 కిలోమీటర్ల సీసీ రోడ్లను కేవలం 20 నెలల్లో పూర్తి చేయించేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నారన్నారు. పల్లె పండుగ, అడవి తల్లి బాట పేరిట గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గోశాలల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం కూడా జరుగుతోందన్నారు. 9 కోట్ల పనిదినాలు కల్పించేలా కూడా ఉపముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని సీఎం తెలిపారు. నరేగా నుంచి వీబీజీ రామ్ జీ పథకానికి మార్పు జరిగిందన్నారు. బ్జడెట్ తగ్గకుండా ఆ పథకాన్ని సమర్ధంగా వినియోగించుకుందామన్నారు సీఎం. పల్లెల్లో కొత్త వెలుగులు చూసేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకుంటున్న కార్యక్రమాలను స్వాగతిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలోనూ వివిధ సంస్కరణల్ని అమలు చేసి నైపుణ్యం పెంచేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర విజన్ తయారు చేసుకున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేలా నిర్ణయం తీసుకుంటున్నామని.. మూడు ప్రాంతాల్లో ఎకనామిక్ రీజియన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుప్రీం కోర్టు అనుమతితో కర్నూలుకు హైకోర్టు బెంచ్ సాధించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో 5 లక్షల మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అంశంపై సంకల్పం చేస్తామన్నారు. ఉగాదికి 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించేలా చర్యలు చేపడుతున్నామని సీఎం తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు ముఖ్యమంత్రి. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గిన్నీస్ రికార్డు సాధించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డేను నిర్వహించామన్నారు. 'రాష్ట్రంలో ఈ విధ్వంస యాత్రలు ఏమిటి.. టైర్ల కింద మనుషుల్ని తొక్కించి నింద ప్రభుత్వంపై వేస్తారు. పరామర్శలకు వెళ్లి బలప్రదర్శనలు చేయటం ఏమిటి. 5 కిలోమీటర్లను 6-7 గంటల ప్రయాణం ఎవరైనా చేస్తారా? ప్రతిపక్షంలో ఉండి పెట్టుబడులు రాకుండా ఇష్టానుసారం మాట్లాడతారా? మేం అధికారంలోకి వస్తే పెట్టుబడులు రద్దు చేస్తామంటూ హెచ్చరికలు చేయటం ఏమిటి? దేశంలో ఏ రాజకీయ పార్టీ ఈ విధంగా వ్యవహరించలేదు' అంటూ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారని సీఎం విమర్శించారు. తెలియకుండా జరిగిన నేరంకాదని.. కుట్రతోనే కావాలని చేసిన నేరం ఇది అని అన్నారు. ఏడు కొండలను రెండు కొండలు చేసినప్పటి నుంచే ఈ కుట్ర కొనసాగుతోందని వ్యాఖ్యలు చేశారు. ఎన్డీడీబీ ఇచ్చిన నివేదికలో కూడా 'అది కల్తీ నెయ్యి' అని స్పష్టంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా హిందూ మఠాలు, పీఠాలు ముక్త కంఠంతో వ్యతిరేకించినా కనీసం ఆ పార్టీ క్షమాపణ చెప్పలేదని సీఎం అన్నారు. ప్రభువా క్షమించు అంటూ సాక్షి పత్రికలో పెద్ద ఎత్తున వార్తలు రాయించుకున్న వ్యక్తి నైవేద్యం కల్తీ చేసి క్షమాపణలు చెప్పరా అని నిలదీశారు. మత సామరస్యాన్ని గౌరవిస్తూ క్షమాపణ చెప్పకుండా దౌర్జన్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనమండలిలోనూ ఇదే అంశంపై గొడవ చేసి హిందువుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు కొనసాగిస్తున్నామని, వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు.

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నా రు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండి పడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహాలు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని అన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర సంబంధిత అధికారుల దృష్టికి తాను కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లి అనేకసార్లు మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ, ఈ సమస్య ఓ కొలిక్కి రాలేదని చెప్పుకొచ్చారు. భూసేకరణకు సంబంధించిన భూమికి రూ. 2.54 కోట్ల పరిహారం లబ్ధిదారులకు ప్రభుత్వం చెల్లించినప్పటికీ మధ్య దళారులు అడ్డుకుంటున్నారని అన్నారు.

# రాజ్యసభ నామినేషన్ల పరిశీలన

- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- సింఘ్వీ, వేం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లే..

**హైదరాబాద్,మార్చి 6 :** రాజ్యసభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పత్రాలు పరిశీలన శుక్రవారం పూర్తయింది. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సాయి అనే వ్యక్తి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. రాజ్యసభ అభ్యర్థిగా బలపరుస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు నామినేషన్ పత్రాలు ఉండాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. కానీ ఆ సంతకాలు సాయి దాఖలు చేసిన నామినేషన్ పత్రాలపై లేవని అధికారులు వివరణ ఇచ్చారు. అందువల్ల ఈ పత్రాలను తిరస్కరించినట్లు వారు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన అభ్యర్థులు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అభిషేక్ సింఘ్వీకి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వరుసగా మరోసారి అవకాశం కల్పించింది. ఇక వేం నరేందర్ రెడ్డిని తొలిసారిగా రాజ్యసభకు ఎంపిక చేసింది. అసలు అయితే రాజ్యసభ సీటు ఒకటి అభిషేక్ మను సింఘ్వీకి కేటాయిస్తున్నట్లు పార్టీ అధిష్ఠానం గతంలో ప్రకటించింది. ఇక మరో రాజ్యసభ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చాలా మంది పోటీ పడ్డారు. దాదాపు 16 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసి .. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేశారు

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ

- కాంగ్రెస్ అధిష్టానం నియామకం



**హైదరాబాద్,మార్చి 6 :** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సీనియర్ నాయకురాలు, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణను పార్టీ అధిష్ఠానం నియమించింది. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎర్రబెల్లి స్వర్ణకు వరంగల్ జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఆమె వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు. 2002లో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన ఆమె, నగరానికి మొట్టమొదటి మహిళా మేయర్‌గా సేవలందించి నగరాభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధత ఉండటం వల్ల అధిష్ఠానం ఆమెపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఎర్రబెల్లి స్వర్ణ నియామకం పట్ల జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మూసీ చుట్టూ నైట్ టూరిజం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం. అభివృద్ధి విషయంలో రాజకీయాలు లేవు. అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదు. అందర్నీ కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బుద్వేల్ లేఅవుట్‌తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్‌చేంజ్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మల్లు రవి,ఎంఎల్ ఏలు ప్రకాష్ గౌడ్, మల్‌రెడ్డి రంగా రెడ్డి ,సీఎం మాజీ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎకో హిల్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.

# నాచారం బ్రహ్మోత్సవాలకు కెసిఆర్‌కు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ అర్చకులు కేసీఆర్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రవీందర్ , ఈవో రంగాచారి , అర్చకులు పాల్గొన్నారు.

# 9నుంచి పార్లమెంట్ రెండోదశ సమావేశాలు

**న్యూఢిల్లీ,మార్చి 6 :** కేంద్ర బ్జడెట్‌పై రెండో దశ సమావేశాలు ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి దశ సమావేశాలు అర్ధాంతరంగా వాయిదాపడ్డాయి. సభలో నెలకొన్న గందరగోళం నేపథ్యంలో సమావేశాల్ని వాయిదా వేశారు. రెండో దశ బ్జడెట్ సమావేశాల్లోనే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడతారు. తర్వాత దీనిపై చర్చ, ఓటింగ్ ఉంటాయి. ఈ పక్రియ ప్రారంభమయ్యే వరకు స్పీకర్ చైర్‌లో ఓం బిర్లానే ఉంటారు. సోమవారం ప్రారంభం కానున్న చర్చ సమయంలో మాత్రం ఆయన సాధారణ ఎంపీలాగే సభలో కూర్చుంటారు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం ఒక ఎంపీగా.. తన స్పీకర్ పదవిని రక్షిస్తూ మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది. తాజా సమావేశాలు ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి. వచ్చే వారం లోక్‌సభలో స్పీకర్‌పై కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం పెట్టబోతుంది. ఈ నేపథ్యంలో ఈ తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. అందుకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ప్రతి ఒక్కరూ సభలో చర్చ, ఓటింగ్ సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించాయి. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలని కోరుతూ గత నెలలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ ఇచ్చాయి. దీనిపై ఈనెల 9, 10 తేదీల్లో చర్చ, అనంతరం ఓటింగ్ జరగనుంది. అందువల్ల ఈ రెండు రోజుల్లో తమ ఎంపీలు అందరూ సభకు హాజరవ్వాలని, అందుబాటులో ఉండాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు విప్ జారీ చేశాయి. ఈ మేరకు తమ ఎంపీలు సభలో ఉండి, ప్రభుత్వానికి మద్దతు తెలపాలని బీజేపీ సూచించింది. స్పీకర్ ఓంబిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని కోరుతూ గత నెలలో ప్రతిపక్షాలకు చెందిన 118 మంది ఎంపీలు సంతకాలు చేసి, నోటీసులు ఇచ్చారు. అయితే, నోటీసు ఇచ్చిన తర్వాత నుంచి సభ వాయిదా పడి కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వేదిక ట్రూత్ సోషల్‌లో తాజాగా పోస్టు పెట్టారు. ఇరాన్‌తో యుద్ధం మొదలై నేటికి 7వ రోజు కావడంతో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ లొంగిపోయిన అనంతరం దేశాన్ని ముందుకు నడిపించే నాయకత్వ ఎంపిక ఉంటుందని అన్నారు. ఆ తరువాత ఇతర మిత్రదేశాలతో కలిసి తాము ఇరాన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఇరాన్‌కు అద్భుత భవిష్యత్తు ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే, ఇరాన్ యుద్ధంపై ఐరోపా దేశాల్లో కూడా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ యుద్ధానికి యస్ చెప్పేది లేదని స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ఒక అసాధారణ తప్పిదమని వ్యాఖ్యానించారు. ఇరాన్‌పై దాడులకు వీలుగా స్పెయిన్ దక్షిణ భాగంలో సైనిక స్థావరాలను కలిసి నిర్వహిద్దామన్న ట్రంప్ ఆఫర్‌ను కూడా ప్రధాని శాంచెజ్ తిరస్కరించారు. ఇక యుద్ధం ఇలాగే మరో రెండు మూడు వారాల పాటు కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఖతర్ ఇంధన శాఖ మంత్రి తాజాగా హెచ్చరించారు. బ్యారెల్ ముడి చమురు ధర 150 డాలర్లకు చేరే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టులో తొలుత న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఏప్రిల్ నెలలో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ హైకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ రికార్డు సృష్టించనున్నారు.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ

**తిరుమల,మార్చి 6 :** టిటిడి పూర్తిస్థాయి ఇవోగా ముద్దాడ రవిచంద్ర తిరుమల వేంకటేశ్వరుడి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. వేంకటేశ్వరుడిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. తిరుమల యాత్రికులకు సాటి యాత్రికుడిగా సేవ చేస్తానని చెప్పారు. యాత్రికుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో ప్రజలకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుడారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు. ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్రదించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది. గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# లిక్కర్ స్కామ్‌లో కీలక పరిణామం

- నిందితుల ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

**అమరావతి,మార్చి 6 :** ఏపీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో పలువురి నిందితుల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రాజ్ కసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు సంబంధించిన రూ.441 కోట్ల ఆస్తులను శుక్రవారం అటాచ్ చేసింది ఈడీ. ఈ మొత్తంలో స్థిర, చరాస్తులు ఉన్నాయి. షెల్ కంపెనీల ద్వారా రూ.104 కోట్లు వీరు కొల్లగొట్టారంటూ ఈడీ వివరించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. అటాచ్ చేసిన జాబితాలో బ్యాంక్ బ్యాలెన్స్‌లు, ఫిక్స్ డ్ డిపాజిట్లు, భూములు ఉన్నాయి. ఇక కసిరెడ్డి రాజశేఖర రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. బూనేటి చాణక్యకి సంబంధించిన సంస్థల ఆస్తులను అటాచ్ చేసింది. దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి కుటుంబ సభ్యులు, అనుబంధ సంస్థల ఆస్తులను అటాచ్ చేశారు. అలాగే మనీ లాండరింగ్ కేసులో భాగంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. తాత్కాలికంగా ఈ ఆస్తులను అటాచ్ చేసింది. హైదరాబాద్ ఈడీ జోనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ చర్యలు తీసుకుంది.

## కాటారంలో కాకా ఫ్యాషన్స్ ప్రారంభం





**జయశంకర్ ,భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 06 (పీపుల్స్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గారేపల్లి మండలం కాటారంలోని మంథని రోడ్డులో శుక్రవారం కాకా ఫ్యాషన్స్ అట్టహాసంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని వేద పండితుల ఆశీర్వచనాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకా ఫ్యాషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పల్లకొండ శ్రీకాంత్ మాట్లాడారు. యూత్ కు అవసరమైన నూతన ఫ్యాషన్స్ అందించడమే లక్ష్యంగా కాకా ఫ్యాషన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఫ్యాషన్స్ రంగంలో హైదరాబాద్, బెంగళూరు ,చెన్నై ,ముంబై వంటి ప్రాంతాల్లో కొత్తగా వస్తున్న ట్రెండ్ కు అనుగుణంగా ఫ్యాషన్స్ సేకరించి కాటారంలో యువతకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు సమ్మక్క, సమ్మయ్య , ఆయా సంఘాల అధ్యక్షులు కేతిరి బిక్షపతి, చిర్ర గణేష్ , మామిండ్ల సంపత్ , రవిశెట్టి రాజేందర్ , పిట్టల కేశవులు, అంగిడి ప్రశాంత్, సుల్తాన్ సందీప్ , కేతిరి గణేష్, దుగ్యాల సదానందం పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## తాటి ముంజలను తింటున్నారా..? ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే..!



వేసవికాలం అనగానే ముందుగా అందరికీ గుర్తుకు వచ్చేవి మామిడిపండ్లు. అందరూ వీటిని తినడానికి ఎక్కువగా మక్కువ చూపుతారు.కానీ అదే సమయంలో రోడ్ల పక్కన బండ్లపై లభించే ఇతర పండ్లల్లో ఐస్ ఆపిల్ ఒకటి. వీటిని తెలుగులో ముంజలు, తాటి పండ్లు అని అంటారు.వేసవికాలం అనగానే ముందుగా అందరికీ గుర్తుకు వచ్చేవి మామిడిపండ్లు. అందరూ వీటిని తినడానికి ఎక్కువగా మక్కువ చూపుతారు. కానీ అదే సమయంలో రోడ్ల పక్కన బండ్లపై లభించే ఇతర పండ్లల్లో ఐస్ ఆపిల్ ఒకటి. వీటిని తెలుగులో ముంజలు, తాటి పండ్లు అని అంటారు. వేసవి కాలంలో లభించే ఈ ముంజలు శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంతోపాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ముంజలు తాటిచెట్టు నుండి లభ్యమవుతాయి. ముంజలు పెద్ద కొబ్బరికాయలా కనిపిస్తాయి. బయట గట్టిగా నలుపు రంగు తొక్క కలిగి ఉంటాయి. ముంజల లోపల తెల్లని రంగులో గుజ్జు ఉంటుంది. ఇవి నీటి శాతం ఎక్కువగా కలిగి లిచి పండు కంటే మృదువుగా ఉంటాయి. ముంజలు తాజా కొబ్బరి నీటి రుచిని కలిగి తక్కువ గాఢంగా ఉంటాయి. వేసవిలో వచ్చే వడదెబ్బ, డీహైడ్రేషన్ నుండి బయటపడడానికి వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇవి ఎక్కువ కాలం లభించవు. మార్చి నుండి జూన్ వరకు మాత్రమే లభిస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండడం వల్ల త్వరగా పాడవుతాయి. కనుక వీటిని ఎక్కువగా దూర ప్రాంతాలకు తరలించరు. రోడ్ల పక్కన ఎక్కువగా అమ్ముతూ ఉంటారు.అనేక పోషకాలు..ఇక వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని చెప్పవచ్చు. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కనుక శరీరానికి అవసరమైన నీటిని అందించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. వీటిలో సహజ చక్కెరలు ఉంటాయి కనుక ముంజలను తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది.

## రాజ్యసభ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు





**కూకట్ పల్లి : మార్చి 6 (పీపుల్స్ న్యూస్)**కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, పీసీసీ సభ్యులు మరియు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నిక కావడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణమని వారు పేర్కొన్నారు. రాజ్యసభలో తెలంగాణ ప్రజల సమస్యలను సమర్థంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ పట్ల వేం నరేందర్ రెడ్డి చూపుతున్న నిబద్ధత, సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి కోసం అందరితో కలిసి కట్టుగా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రాజ్యసభలో బలంగా వినిపించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి..





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినితో భావోద్వేగాలకు లోనైనా కలెక్టర్**

**ఖమ్మం, మార్చి06, (పీపుల్స్ న్యూస్** :శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల పాఠశాల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల ప్రతి భాగాన్ని పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ గోడ గేట్, ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, గ్రీనరీ, మొక్కలు, టైల్స్, ప్రత్యేకంగా టాయిలెట్స్, తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ రూం తదితర సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంధ పిల్లల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ప్రజావాణిలో అర్జీలు ఇచ్చినప్పుడు ఒక ఆలోచనతో అంధుల భవిష్యత్తుకు కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కార్యచరణ చేపట్టి నేడు పూర్తి దశలలో ఉన్న పనుల పట్ల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. అంధుల బ్రెయిలీ లీపి కోసం ప్రత్యేకమైెక డిజిటల్ అడియో డివైజర్ ద్వారా అంధ విద్యార్థి ఉపయోగించే విధానం పరిశీలించారు. అంధ విద్యార్థిని జి. భవాణి ఇలాంటి అధునాతన సౌకర్యాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసినందుకు కలెక్టర్ భావోద్వేగాలకు లోనయ్యారు. జిల్లాలో అంధ విద్యార్థులు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అంధుల విద్యా అవకాశాల దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.ఆడియో సూచనలు తో పాఠాలు మరింత సులభంగా అర్థమయేందుకు బ్రెయిలీ లీపి చదవటం, టైప్ చేయటం, రాయటం నేర్పడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన బ్రెయిలీ లిటరసీ డివైస్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. దృష్టి, కంఠ పరిమితి ఉన్న విద్యార్థులు తామే బ్రెయిలీ నేర్చుకోవచ్చని, పాఠ్యాంశాలు, ఆట అంతర్లీన పాఠాలు ద్వారా ఆటలు, పరీక్షలు, వ్యాయామాలు ఆడియో ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించామని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన, సమతౌల్యం వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకునేలా వాతావరణం ఉండాలన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్డ్-సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్, అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఉన్నాయని తెలిపారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు, సమకూర్చమని, అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఈఈ మహేష్ బాబు, సీఎంవో ప్రణీవ్ కుమార్, ఏఈ చిరంజీవి, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు ఉన్నారు.

## స్వంత పార్టీ నాయకులే గడ్డపోతారంలో 15వ వార్డు అభ్యర్థిని ఓడించారు : పులిగిల్ల ప్రకాష్ చారి మాజీ సర్పంచ్

**గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్‌లో అంతర్గత కుట్రలు.**



**జిన్నారం : మార్చి 6 (పీపుల్స్ న్యూస్):**గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యపల్లి 15వ వార్డు గత మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో జరిగిన పరిణామాలపై గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి స్పందించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన పులిగిల్ల శ్రీనివాస్ ఓటమికి స్వంత పార్టీ నాయకులే కారణమయ్యారని ఆరోపించారు.పార్టీ లోపలే కుట్రలు జరిగి శ్రీనివాస్ ఓటమికి దారి తీసిందని, ఇంటి దొంగలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రౌండ్ లెవెల్‌లో పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలి కానీ స్వంత పార్టీ నాయకులే మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కూడా నివేదిక పంపించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌కు ఎన్నికల సమయంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసినా కొంతమంది నాయకులు కుట్రలు చేసి ఓడించారని అన్నారు.పార్టీ సిద్ధాంతాలను పాటించని వారిని బహిష్కరించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే కృషితో గడ్డపోతారం మున్సిపాలిటీ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుందని, భవిష్యత్తులో అభివృద్ధి పనుల్లో ముందుండేలా పనిచేస్తామని పులిగిల్ల ప్రకాష్ చారి స్పష్టం చేశారు


## సీనియర్ ఎలెక్ట్రానిక్ మీడియా (జర్నలిస్ట్ ) దామోదర్ కుటుంబానికి అండగా బీఆర్ఎస్ కేటీఆర్ నుంచి రూ.5 లక్షల ఆర్థిక సహాయం

**-- మాజీమంత్రి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధిత కుటుంబానికి అందజేశారు..**



**బాలానగర్ మార్చి 07 (పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ ప్రాంతానికి చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ గుండెపోటుతో మరణించిన దామోదర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి తారకరామారావు తన వ్యక్తిగత హోదాలో రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో గత డిసెంబర్ 5న జీడిమెట్లలో నివాసం ఉంటున్న సీనియర్ వీడియో జర్నలిస్ట్ దామోదర్ ఆకస్మికంగా గుండెపోటుకు గురయ్యారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, బీఆర్ఎస్ పార్టీ తరపున కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఆసుపత్రికి వెళ్లి వైద్య పరిస్థితిని తెలుసుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు చికిత్సకు స్పందించక దామోదర్ మరణించారు. దామోదర్ మృతితో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన కేటీఆర్ గతంలోనే వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తాజాగా తన వ్యక్తిగతంగా రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కేటీఆర్ తరపున కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, దామోదర్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇప్పటికే దామోదర్ మరణించిన రోజున అంత్యక్రియల ఖర్చుల కోసం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా దామోదర్ కుటుంబానికి భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సతీష్ గుప్తా,సుధాకర్ తదితరులు పాల్గున్నారు.

# భారీ షెడ్.. బాధ్యతలేని అధికారులు











## భామనకుంట కు ఆనుకొని నిర్మాణం.. మున్సిపాలిటీ అయినప్పటికీ పంచాయితీ అనుమతితో నిర్మాణం.

**జిన్నారం : మార్చి 6 (పీపుల్స్ న్యూస్):** గడ్డపోతారం ప్రాంతంలో బఫర్ జోన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తుందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. గడ్డపోతారం మున్సిపాలిటీ ఉన్నప్పటికీ కాలం చెల్లిన గ్రామ పంచాయతీ అనుమతులతో భారీ షెడ్ నిర్మాణం చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల వివరాల ప్రకారం, బామన చెరువు సమీపంలో ఉన్న భూభాగంలో భారీ షెడ్ నిర్మాణం కొనసాగుతోంది. చెరువులకు సంబంధించిన బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్) పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్మాణం కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ నిర్మాణానికి గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతం మున్సిపాలిటీ పరిధిలో ఉండటంతో గ్రామ పంచాయతీ అనుమతి ఎలా ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి పడే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అదేవిధంగా నిర్మిస్తున్న షెడ్ బామన చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తోందని, దీంతో చెరువు పరిరక్షణకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మాణంపై విచారణ జరిపి అక్రమమైతే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ అక్రమ నిర్మాణం అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

అభివృద్ధి పేరుతో.. అడ్డగోలు కట్టడాలు.

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారు. అభివృద్ధి ముఖ్యమేగాని, అంతకంటే ముందు పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంరక్షణ ముఖ్యమని స్థానిక ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు. సహజ సిద్ధమైన గ్రామాలలో అక్రమ నిర్మాణాలు చేసి సమస్యల తలెత్తుద్దని ప్రజల హెచ్చరిస్తున్నారు. మరోవైపు అభివృద్ధి పేరుతో అక్రమ నిర్మాణాలు చేపడుతూ.. ప్రజల ప్రాణాలకే ప్రమాదాలుగా మారే కంపెనీలను, ఇతర సంస్థలకు అధికారులు మెగా వేసి ఉంచాలన్నారు. భామన చెరువు గట్టున ఓ బడా షెడ్ నిర్మిస్తున్న సదురు వ్యక్తి చెరువులో ఉన్న మట్టిని తీసి ఆయన నిర్మిస్తున్న నిర్మాణానికి ఉపయోగించు కున్నాడు. చెరువులో ఇలా మట్టి నిల్వలను బయటకు తీయడం వలన ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు ఎండిపోయే అవకాశం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇకనైనా అధికారులు గడ్డపోతారం భామన చెరువు పక్కన జరుగుతున్న అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# సింగరేణిలో ఎస్సీ ఉప వర్గీకరణ అమలులో నిర్లక్ష్యం




**రుద్రంపూర్, మార్చి 06 :** తెలంగాణ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన షెడ్యూల్డ్ కులాల రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్స్ చట్టం--2025 (యాక్ట్ 15 ఆఫ్ 2025) ప్రకారం ఎస్సీ ఉప వర్గీకరణను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ)లో పూర్తిస్థాయిలో అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కార్మిక వర్గాల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్ 14న గెజిట్ ద్వారా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఉద్యోగాలు, పదోన్నతులు, విద్యా రంగాల్లో ఎస్‌సి వర్గాలను గ్రూప్--1, గ్రూప్-2, గ్రూప్--3లుగా విభజించి రిజర్వేషన్లను అమలు చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే సింగరేణిలో ఎగ్జిక్యూటివ్ కేటగిరీలో పదోన్నతుల విషయంలో ఈ విధానాన్ని పాక్షికంగా అమలు చేస్తున్నప్పటికీ, ముఖ్యంగా చీజౌూ ఉద్యోగుల ప్రమోషన్లలో మాత్రం ఎస్‌సి ఉప వర్గీకరణను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సరిపోతున్నాయా లేదా అన్నది లెక్కించేటప్పుడు మొత్తం 15 శాతం కలిపి కాకుండా, ప్రతి కేడర్‌లో ఉప వర్గాల వారీగా లెక్కించాలని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నప్పటికీ సింగరేణిలో ఆ విధానం అనుసరించడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఉద్యోగుల పర్సనల్ ఫైళ్లు, సర్వీస్ రికార్డుల్లో ఎస్‌సి ఉప వర్గాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయకపోవడం కూడా చట్టం అమలులో మరో పెద్ద లోపంగా ఉద్యోగులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై సింగరేణి కాలరీస్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఉద్యోగుల సంక్షేమ సంఘాలు యాజమాన్యానికి పలుమార్లు వినతులు సమర్పించినట్లు సమాచారం. చట్టం అమల్లోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్నప్పటికీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ అమలు చేయకపోవడం వల్ల చట్టం ద్వారా లబ్ధిపొందాల్సిన ఉప వర్గాలకు న్యాయం జరగడం లేదని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రమోషన్ విధానాలు, రోస్టర్ వ్యవస్థలను వెంటనే సవరించి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై సింగరేణి యాజమాన్యం నుండి అధికారిక స్పందన రావాల్సి ఉంది.

# ఇంజినీరింగ్ కాలేజీల్లో కొత్త ట్యూషన్ ఫీజులు 33 కళాశాలల్లో రూ.లక్షకు పైనే



హైదరాబాద్ :తెలంగాణలో కొత్తగా ఇంజినీరింగ్‌లో చేరే విద్యార్థులకు ప్రభుత్వం ఓ తీపి కబురుచెప్పింది. రాష్ట్రంలో 33 ఇంజినీరింగ్ కళాశాలల్లో రూ.లక్షకు పైగా, రెండు కళాశాలలకు రూ.లక్షగా ఫీజును నిర్ణయించారు. దీనిలో భాగంగా మొత్తం 160 ఇంజినీరింగ్ కళాశాలకు కొత్త ట్యూషన్ ఫీజులను ప్రభుత్వం నిర్ధారించింది. దీనికి సంబంధించి విద్యాశాఖ గురువారం జీవో 6ను జారీ చేసింది. గత బ్లాక్? పీరియడ్?లో ఫీజు రూ.లక్ష దాటిన కాలేజీల సంఖ్య అప్పట్లో 7 కాగా, ఇప్పుడు 2కి తగ్గింది. వీటిలో సీబీఐటీకి ఫీజు రూ.1.83 లక్షలుగా నిర్ణయించారు. రూ.1.75 లక్షలతో వాసవి కాలేజీ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) ఇప్పటివరకు 19 కళాశాలల్లో ఉన్న ట్యూషన్? ఫీజులను తగ్గించింది. దీనితో పాటు 70 కళాశాలలకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనికి ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవోను జారీ చేసింది. కనీస ట్యూషన్? ఫీజు రూ.45,000 ఉండగా, 21 కాలేజీలకు ఆ ఫీజును ఖరారు చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు : తాజాగా నిర్ణయించిన ఫీజులు ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) నుంచే అమలులోనికి రానున్నాయి. మూడు సంవత్సరాల బ్లాక్ పీరియడ్ అంటే 2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాల్లో బీటెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఈ ఫీజులు వర్తిస్తాయి. ఈ విద్యార్థులు నాలుగు సంవత్సరాల పాటు ఇవే రుసుములను చెల్లించాల్సి ఉంటుంది. వెనక్కు ఇవ్వాల్సిందే : ఈసారి 19 కాలేజీలకు ఫీజు తగ్గించారు. అంటే గత విద్యా సంవత్సరం (2024-25) వరకు ఉన్న ఫీజులో టీఏఎఫ్ఆర్‌సీ కోత పెట్టింది. గత ఆగస్టులో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సందర్భంగా విద్యార్థుల నుంచి పాత ఫీజులనే వసూలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఫీజులను నిర్ణయించిన తర్వాత ఒకవేళ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని వెనక్కి చెల్లించాల్సి ఉంటుందని సాంకేతిక విద్యాశాఖ అప్పట్లో పేర్కొంది.

# కాలినడకన పోలీసుల గస్తీ

**హైదరాబాద్ :** సామాన్యులకు మేమున్నామని ధైర్యమిస్తూ సైబరాబాద్ పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయిలో కాలినడకన గస్తీ (ఫుట్ ప్యాట్రోలింగ్) చేస్తూ ప్రజలతో మమేకమవుతూ, స్థానిక శాంతిభద్రతలను తెలుసుకుంటున్నారు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కార్యాచరణ అమలుకు పోలీసులు నడుం బిగించారు. జనసంచారం అధికంగా ఉండే ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్‌లు, నివాస కాలనీలు, చిన్న చిన్న వీధుల్లో ప్యాట్రోల్ కార్లు, బ్లూ కోల్ట్ సిబ్బంది తమ వాహనాలను నిలిపివేసి కాలినడకన పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. గస్తీ లక్ష్యం ఇదే. ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, అనుమానితులను తనిఖీ చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. దీనివల్ల రాత్రి వేళల్లో ప్రజల్లో ధైర్యం పెరగడమే కాకుండా, నేరస్థుల్లో భయం కలుగుతోంది. క్షేత్రస్థాయిలో స్థానికులతో నేరుగా సంభాషించడం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థ బలోపేతం అవుతుంది. నేర నియంత్రణకు సాధ్యపడుతుంది. ప్రయోజనాలు. బ్లూ కోట్స్ పెట్రోలింగ్ సిబ్బంది వాహనాలను పక్కన పెట్టి, మార్కె ట్లు, బస్టాండ్‌లు, నివాస ప్రాంతాల్లో కాలినడకన పర్యటించడం, శాంతి భద్రతల సమస్యలు తెలుసుకోవడం నేరాల కట్టడి: వాహనాలు వెళ్లలేని సందుల్లో కూడా పోలీసులు తిరగడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పడే అవకాశం ప్రజలతో మమేకం: రాత్రి వేళల్లో పనిచేసే కార్మికులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకునే అవ కాశం అప్రమత్తత: అనుమానాస్పద కదలికలపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు. వారి కదలికలపై డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అవగాహన కల్పించడం. 5.యజూస్త్రవివరాల సేకరణ : రాత్రి వేళల్లో కారణం లేకుండా తిరిగే వారు, పాత నేరస్థుల వివరాల సేకరిస్తారు. నిర్మానుష్య ప్రాంతాలలో మద్యం సేవించే వారి కట్టడి, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఆస్కారం వాహన తనిఖీలు: నంబర్ ప్లేట్ సరిగ్గా లేని, అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు తనిఖీలు శారీరక చురుకుదనం: నిరంతరం నడవడం వల్ల పోలీసు సిబ్బందిలో శారీరక దారుఢ్యం పెరుగుతుంది. ప్రజల్లో విశ్వాసం: ప్రజల మధ్య ఉండటం వల్ల పోలీసులపై భరోసా భావం పెరుగుతుంది. ముందస్తు సమాచార్ణ;

## క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు




**మంచిర్యాల :** జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇబ్రహీంపట్నం తరహాలోనే క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేసింది. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సి పల్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతు ంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరి ంపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు. చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైలులు పెట్టారు. అయితే ఇప్పటి వరకు పాలక వర్గం ఎన్నిక నిర్వహించకపోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు కోర్టుకు వెళ్లగా హైకోర్టు శుక్రవారం ఎన్నికల నిర్వహణకు తగు ఆదేశాలు జారీ చేసింది.

# జీహెచ్ఎంసీలో పన్నులు ఎగ్గొట్టిన వారి ఆస్తులు సీజ్‌కు రంగం సిద్ధం.. జాబితా రెడీ చేసిన అధికారులు




**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఇటీవలె మూడు కార్పొరేషన్లుగా విడిపోయిన సంగతి తెలిసింది. జీహెచ్ఎంసీతోపాటు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎన్‌సీ), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎన్‌సీ)గా ఏర్పాటు చేశారు. అయితే ఈ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో నగరవాసులకు అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు.. జీహెచ్ఎంసీ విభజన నేపథ్యంలో 3 కార్పొరేషన్లపై రుణ భారం పడకుండా రూ.4780 కోట్ల అప్పులను రాష్ట్ర ప్రభుత్వమే టేకోవర్ చేయనుంది. ఈ క్రమంలోనే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలు గత కొన్నేళ్లుగా భారీగా పేరుకుపోతుండటంతో.. ఖజానాకు ఆశించిన మేర వసూళ్లు రావడం లేదు. పాత జీహెచ్ఎంసీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లకు అధికారులు ఏటా టార్గెట్ పెట్టుకుని మరీ వసూళ్లు చేస్తున్నా.. లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. దీంతో రూ.వందల కోట్ల బకాయిలు కొండల్లా పేరుకుపోయాయి. జీహెచ్ఎంసీకి డబ్బు తీసుకొచ్చే ప్రధాన ఆర్థిక వనరు అయిన ఆస్తి పన్ను రాకపోవడంతో.. అది అభివృద్ధిపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే త్వరలోనే 2025-2026 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న వేళ.. వీలైనన్ని ఎక్కువ బకాయిలను వసూలు చేయడంపై అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగానే ఏళ్లుగా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించకుండా భారీగా బకాయిలు పేరుకుపోయిన వారి జాబితాను రెడీ చేసి.. వారి ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అధికారులు సిద్ధం అయ్యారు. సాధారణంగా వసూలు చేస్తున్న ఈ ఆస్తి పన్ను బకాయిల వసూళ్లతో ఈ ఆర్థిక ఏడాదిలో 3 కార్పొరేషన్లపై కలిపి ఇప్పటివరకు మొత్తంగా రూ.2 వేల కోట్లకు పైగా వసూలు అయ్యాయి. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.3 వేల కోట్లు వసూలు చేయాలని అధికారులు పెట్టుకున్న లక్ష్యానికి ఇంకో రూ. 1000 కోట్లు మిగిలి ఉండగా.. ఆ మొత్తాన్ని మార్చి 31వ తేదీ లోపు వసూలు చేయాలని అధికారులు వ్యూహాలు సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే సంవత్సరాల తరబడి ఆస్తి పన్ను ఎగవేస్తూ.. రూ.కోట్లల్లో పేరుకుపోయిన బడా వ్యాపారులు, బడా సంస్థలపై ఉక్కుపాదం మోపేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధం అయ్యారు. ఎన్నో ఏళ్లుగా ప్రాపర్టీ హోటళ్లు, రియల్ ఎస్టేట్ బిజినెస్‌మెన్‌ల లిస్ట్ రెడీ చేశారు. ఇప్పటికే నగరంలో పలు ప్రాంతాల్లో ఆస్తి పన్ను అధికంగా ఉన్న ఆస్తులను సీజ్ చేస్తున్నారు. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ వంటి నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ కమర్షియల్ ప్రాపర్టీల ఓనర్లే ఈ ఎగవేతదారుల లిస్ట్‌లో టాప్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా కేవలం కమర్షియల్ ఆస్తుల నుంచే జీహెచ్ఎంసీకి దాదాపు రూ.1000 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయినట్లు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన బాల్క సుమన్



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ( ను చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్( శుక్రవారం కలిశారు. ఇటీవల క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన బాల్క సుమన్ తొలిసారి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎన్నికల్లో ఎంతో దైర్యంగా , సమర్ధవంతంగా పనిచేసి మెజారిటీ సభ్యులను గెలిపించు కున్నందుకు, కాంగ్రెస్ దౌర్జన్యాలను తిప్పికొట్టినందుకు బాల్కసుమన్‌ను అభినందించారు. మున్సిపల్ ఎన్నికలు జరిగి నెలరోజులు కావస్తున్నా క్యాతన్‌పల్లి మున్సిపల్ పాలకవర్గం ఎన్నికకు కాంగ్రెస్ అడ్డం పడుతుంది. మెజారిటీ లేకున్నా బలప్రయోగం, బెదిరింపులతో హస్తగతం చేసుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తుంది. ఇందులో భాగంగా క్యాతన్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ అభ్యర్థులు 14 మంది గెలుపొందారు. ఇక సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక లాంఛనమే అన్న తరుణంలో కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, మంత్రి వివేక్ ,ఎంపీ పోలీసుల సహకారంతో అడ్డుపడుతూ వచ్చారు. చివరకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనా యించి జైలులు పెట్టారు. సుమారు 16 రోజుల పాటు బెయిల్ దొరకకుండా అడ్డుపడ్డారు. రెండు రోజుల క్రితం జైలు నుంచి బయటకు వచ్చిన బాల్కసుమన్ నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైకోర్టు ఆదేశాలు .జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు మూడు వారాల్లో నిర్వహించాలని హైకోర్టు చేసింది. ఇబ్రహీం పట్నం తరహాలోనే క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని స్పష్టం చేసింది.

# కొత్తగూడెం-గోరెంట్ల రహదారి పనులను వెంటనే చేపట్టాలి'



**తుంగతుర్తి, మార్చి 06 :** తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం-గోరెంట్ల రహదారి పనులను వెంటనే ప్రార ంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం కొత్తగూడెంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అర్ధనగ్న ప్రద ర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. గత ప్రభు త్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ కొత్త గూడెం- గోరంట్ల రోడ్డు మంజూరు చేయించినా, ప్రస్తుత ఎమ్మెల్యే మందుల శామ్యూల్ ఇప్పటికీ పనులు చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న ఇతర రహదారులను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం, సర్పంచ్ మేడదుల రమేశ్, ఉప సర్పంచ్ మహేశ్, సింహాద్రి, కరుణాకర్, కేశవరెడ్డి, సత్యనారాయణ, పాపులు, సందీప్, ప్రవీణ్, సుధాకర్ పాల్గొన్నారు.

# రైతన్నల సమస్యను పరిష్కరిస్తాం



**అమరావతి, మార్చి 6 :** ప్రత్యేక ఆర్థిక మండళ్లకు భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారంపై ఏపీ అసెంబ్లీలో చర్చించారు. ఈ విషయంపై ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, యనమల దివ్య ప్రశ్నించారు. గత పదిహేను సంవత్సరాలుగా పరిహారం ఇవ్వకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేలు చెప్పారు. రైతులు చాలామంది చనిపోయారని, వారి వారసులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. స్థానికంగా తాము రైతులకు సమాధానం చెప్పుకోలేకపోతున్నామని తెలిపారు. అచ్యుతాపురం సెజ్‌కు ఐదువేల ఎకరాలు సేకరించారని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రస్తావించారు. అప్పటి భూమి ధర ప్రకారం కాకుండా ఇప్పటి ధర ప్రకారం రైతన్నలు పరిహారం అడుగుతున్నారని తెలిపారు. అన్ని ప్రాంతాలకు ఒకే పాలసీ పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సమాధానం ఇచ్చారు. అచ్యుతాపురం సెజ్‌కు ఐదువేల ఎకరాలు సేకరించారని ప్రస్తావించారు. అప్పటి భూమి ధర ప్రకారం కాకుండా ఇప్పటి ధర ప్రకారం రైతన్నలు పరిహారం అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయంపై అన్నదాతలతో అధికారులు మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు. స్థానిక ఎమ్మెల్యేలు ఈ విషయంలో సంప్రదింపులు చేయాలని కోరారు. కాకినాడ సెజ్ కోసం 4 వేల ఎగరాలను రైతన్నల నుంచి తీసుకున్నారని ప్రస్తావించారు. అక్కడ కూడా కొందరు రైతులకు పరిహారం అందలేదన్నారు. వారి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ పేథ?కన్నారు.

# 11 మంది ఉన్నా 1100 మంది లాగా మాట్లాడుతున్నారు

**అమరావతి, మార్చి 6 :** వైసీపీకి 11మంది సభ్యులున్నా 11వందల మంది ఉన్నట్లుగా మాట్లాడుతారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు చెప్పే అసత్యాలు కూడా ప్రజలు నిజాలని బలంగా నమ్మే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. ఇతరుల స్వేచ్ఛను, హక్కులను హరించటం తమ హక్కని వైసీపీ భావిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి అసభ్య పదజాలంతో మాట్లాడే వారిని కట్టడి చేయాలని కోరారు. దోపిడి చేసే దొంగ పోలీసులను చూసి.. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ అండ్ కో తీరు ఉందని సెటైర్లు గుప్పించారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. కల్తీ వాళ్లే చేస్తారు..కల్తీ వాళ్లే చేస్తారని... నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై మోపుతారని పవన్ కల్యాణ్ ఆగ్రహించారు. ఎవరు ఎమ్మెల్యేగా గెలవాలన్నా.. అన్ని కులాల వాళ్లు ఓట్లు వేయాల్సిందేనని తెలిపారు. ఈ మధ్య కొందరు ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటున్నారని ఫైర్ అయ్యారు. ఇష్టం వచ్చినట్లుగా తిట్టి కులం వెనుక దాక్కుంటే రాష్ట్రం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులం దాటకపోతే ఏపీ విచ్ఛిన్నమవుతుందని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా మనమే చెప్పాలని అన్నారు. లేకపోతే ఎంత బడ్జెట్ పెట్టినా ఉపయోగం ఉండదని చెప్పుకొచ్చారు. పోలవరం, అమరావతిని వైసీపీ పక్కన పెట్టిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు.వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ 30 ఏళ్లు వెనక్కు. పవన్ కల్యాణ్ ధ్వజంఅమరావతి,



మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జగన్ హయాంలో ఆర్థిక విధ్వసం చేసి, ఏపీని గందరగోళంలోకి నెట్టివేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ 30ఏళ్లు వెనక్కు వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రవ్యవినిమయ బిల్లుపై పవన్ కల్యాణ్ అసెంబ్లీలో మాట్లాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ అసెబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఐదుకోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందని వ్యాఖ్యానిం చారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 3.32లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. సామాజిక భద్రత పెన్షన్ల కోసమే రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇలాంటి పరిస్థితిని తట్టుకోవటం, పథకాలు ఇవ్వటానికి సీఎం చంద్రబాబుకు ఎంతో ధైర్యం ఉండాలని ప్రశంసించారు. విద్యుత్ సంస్థలకు నష్టం.. ఈ సందర్భంగా 'నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదని... భావితరాల కోసం' అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తులను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. బడ్జెట్‌లో చంద్రబాబు దూరదృష్టి, దక్షత, దార్శనికత అడుగడుగునా ఉందని కొనియాడారు. వైసీపీ హయాంలో చేపట్టిన విద్యుత్ కొనుగోళ్ల కారణంగా డిస్కంలకు రూ.12,250కోట్ల నష్టం వచ్చిందని చెప్పుకొచ్చారు. కరెంట్ సరఫరాలో కూడా ఇబ్బందులు వచ్చాయని వివరించారు. రూ.1.29 లక్షల కోట్లు విద్యుత్ సంస్థలు నష్టపోయాయని.. ఆ భారాన్ని ప్రజలపై మోపారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ చార్జీలు రద్దు చేసి ట్రూడౌన్ పేరిట ఛార్జీలు తగ్గించామని ప్రస్తావించారు. రూ. 9లక్షల కోట్ల మేర అప్పులు..వైసీపీ ప్రభుత్వం రూ.9లక్షల కోట్ల మేర అప్పులు తమపై ఉంచి వెళ్లిందని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రూ.35వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని.. అందులో రూ.25వేల కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా రూ.7వేల కోట్లకు పైగా జత చేశామని వెల్లడించారు. గతంలో వైసీపీ రాష్ట్ర వాటా ఇవ్వకపోవటం వల్ల రూ.8,700 కోట్లు జలజీవన్ మిషన్ నిధులు నిరుపయోగమయ్యాయని చెప్పుకొచ్చారు. వైసీపీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన అనేక ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వంలో ప్రారంభించామని తెలిపారు. జలజీవన్ మిషన్‌కు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# దిల్ సంస్థ స్థలం కబ్జాకు యత్నం..!

## బౌరంపేట 472 లో అక్రమార్కుల పాగా..! ఇసుక, కంకర, రాళ్లు వేసి కబ్జా.?

**కుత్బుల్లాపూర్ : మార్చి 6 (పీపుల్స్ న్యూస్)** కాళీ జాగా కనిపిస్తే చాలు కొందరు కబ్జారాయుళ్లు వారి వక్రబుద్ధితో గజం స్థలం కనిపించిన కబ్జా చేసేందుకు వెనుకాడటం లేదు. పోలీసు వ్యవస్థ అంటేనే వారికి భయమే లేదు. నిర్భయంగా పట్టపగలే కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను అప్పనంగా కొట్టేయాలని చూస్తున్నారు. ఇక వివరాల్లోకెళితే దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని బౌరంపేట సర్వేనెంబర్ 472 లో ఓ కబ్జారాయుడు ఏకంగా కొన్ని ఎకరాల స్థలాన్ని కబ్జా చేయాలని అందులో నిర్మాణ సామాగ్రి అయిన ఇసుక కంకర ఇటుకలను వేసి , హిటాచి తో గ్రౌండ్ చదును చేసుకుంటున్నాడు. ఇంత బహిరంగంగా సదరు వ్యక్తి ప్రభుత్వ అధికారులపై ఆరోపణలు చేస్తుంటే... అధికారులు మాత్రం మౌనం వీడటం లేదు. 472లోనే స్థలాన్ని ఇప్పటికే దిల్ సంస్థకు కేటాయించినట్లు తెలుస్తుండగా.. సదరు కబ్జా రాయుడు మాత్రం ల్యాండ్ ఎవరిదైతే ఏమి... కబ్జా మాత్రం బరాబర్ అంటూ చేశాడు. ఇంత బహిరంగంగా సదరు కబ్జారాయుడు బరితెగిస్తున్నప్పటికీ అతనిలో కొంతైనా భయం కనిపించడం లేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.





**అందరికీ డబ్బులు ఇచ్చానని ప్రచారం..!?**

బౌరంపేట సర్వే నంబర్ 472లో కబ్జారాయుడు కొన్ని ఎకరాల స్థలాన్ని కబ్జా చేసి ఇప్పటికే విక్రయించినట్లు తెలుస్తుంది. మరోవైపు సదరు కబ్జారాయుడు ప్రభుత్వ అధికారులకు కూడా సుమారు 80 ప్లాట్లు ఇచ్చినట్లు అతని ప్రచారం అందినంత పేద ప్రజల దగ్గర నుండి గుంజు కుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు 472లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కట్టడి చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.





# గుంటూరులో డిస్నీ ల్యాండ్ ఏర్పాటుపై ఎమ్మెల్యే ప్రశ్న



**అమరావతి, మార్చి 6:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు 15వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం ప్రశ్నోత్తరాలతో శాసనసభ ప్రారంభమైంది. గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు వద్ద డిస్నీల్యాండ్ ఏర్పాటుపై ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ప్రశ్న లేవనెత్తారు. డిస్నీ ల్యాండ్ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన వినోద కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని.. వట్టిచెరుకూరులో జాతీయ రహదారి పక్కన అనువైన భూమి అందుబాటులో ఉందని అన్నారు. డిస్నీ ల్యాండ్ ఏర్పాటుకు అక్కడి రైతులు 500 ఎకరాల భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకానికి ప్రాధాన్యం ఇస్తోందని, ఈ నేపథ్యంలో డిస్నీ ల్యాండ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు ప్రవాస భారతీయులు కూడా దీనిపై ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేశ్ సమాధానమిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం వండర్ లా, ఇమేజికా వంటి సంస్థలతో సంప్రదింపులు జరుపుతోందని తెలిపారు. వీరు తిరుపతిలో వినోద కేంద్రం ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నారని వివరించారు. డిస్నీ ల్యాండ్ చాలా పెద్ద ప్రాజెక్ట్ అని.. దీనికి భారీగా ఖర్చు అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క కేంద్రం ఏర్పాటుకు 30 నుంచి 60 వేల కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందన్నారు. ప్రస్తుతం డిస్నీ ల్యాండ్ మెట్రో నగరాల్లో మాత్రమే ఉందన్నారు. ఇక్కడ అంత ఖర్చుతో ఏర్పాటు చేస్తే వయబులిటీ అభిప్రాయపడ్డారు. ఇక్కడి ప్రజలు అంత ఖర్చు పెట్టే స్థితిలో లేరని మంత్రి పేర్కొన్నారు.

# ఏపీ శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా



**అమరావతి, మార్చి 6:** ఏపీ శాసనసభ సమావేశాలునిరవధికంగా వాయిదా పడ్డాయి. అసెంబ్లీ సమావేశాలు జరిగేందుకు సహకరించిన అందరికీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృతజ్ఞతలు తెలిపారు. 16వ శాసనసభ ఐదో సమావేశాలు 15 రోజుల పాటు జరిగాయన్నారు. 72 గంటల 14 నిమిషాల పాటు సమావేశాలు జరిగాయని తెలిపారు. మొత్తం 122 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారని... 80 ప్రశ్నలకు సభాసమక్షంలో ఉంచారని చెప్పారు. ఈసారి సమావేశాల్లో 18 బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. ఒక లఘు చర్చ, 344వ నియమం కింద చర్చించిన అంశాలు ఒకటి అని వివరించారు. శాసనసభలో టీడీపీ- 135, జనసేన-21, వైసీపీ-11, బీజేపీ-8 మంది సభ్యులున్నారని స్పీకర్ తెలిపారు. సాయంత్రం సభ్యుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా రావాలని స్పీకర్ కోరారు. క్రీడాపోటీల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. 166 పాఠశాలల నుంచి 6,693 విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారని.. అసెంబ్లీకి ఇంత భారీ సంఖ్యలో విద్యార్థులు ఎప్పుడూ రాలేదని స్పీకర్ అన్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు.

# ప్రతిపక్షం తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది

**అమరావతి, మార్చి 6:** ఏపీ శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ప్రసంగించారు. సభ్యులంతా బడ్జెట్ డిమాండ్లపై ఉత్సాహంగా చర్చలో పాల్గొన్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకూడా వివిధ శాఖల డిమాండ్లపై మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా చర్చలో మాట్లాడినట్లు రికార్డుల్లో లేదని మంత్రి పేర్కొన్నారు. చంద్రబాబును చూసి నేర్చుకోవచ్చని మంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షం లేకపోవడం బాధాకరంగా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంలో ఉన్నవారు ఎవరైనా ద్రవ్య వినిమయ బిల్లు చర్చలో పాల్గొనడానికి ఎదురుచూసేవారని చెప్పారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడే అవకాశం కోసం గట్టిగా ప్రయత్నించేవాళ్లమని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ తన బాధ్యతను పూర్తిగా విస్మరించిందని మంత్రి విమర్శించారు. బడ్జెట్ భాషను సరళీకృతం చేశామని, ఏప్రిల్ 1 నుంచి ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయికి సభ అనుమతి తీసుకుంటున్నట్లు తెలిపారు. 2023-24లో మూలధన వ్యయం రూ.24 వేల కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.53,915 కోట్లకు పెంచామని వివరించారు. మూలధన వ్యయం పెరగడం వల్ల మౌలిక వసతులు మెరుగుపడి వేగంగా అభివృద్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చెప్పే సంపద సృష్టి జరగాలంటే మూలధన వ్యయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు మంత్రి.



సాగునీటి ప్రాజెక్టులు, పోర్టులు, రోడ్ల నిర్మాణం ద్వారా ఆర్థిక కార్యకలాపాలు జరిగి సంపద వృద్ధి చెందుతుందని వివరించారు. పాలన అంటే బటన్లు నొక్కడం కాదని.. ప్రజలకు తమ కాళ్ల మీద నిలబడే శక్తిని అందించడమని మంత్రి చెప్పారు. చేపలు పెట్టడం కాదు.. పట్టాలన్న కార్ల్ మార్క్స్ చెప్పిన మాటల్ని చంద్రబాబు పదేపదే చెబుతారని.. ఈ ప్రభుత్వం అదే విధంగా పనిచేస్తోందని తెలిపారు. సంక్షేమాన్ని విస్మరించలేదని.. సంక్షేమాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు బాగా ఉపయోగించుకుంటున్నారని. పథకాల ద్వారా మహిళల సంతోష స్థాయిని పెంచామని తెలిపారు. తాము ఇచ్చిన పథకాలన్నీ కుటుంబ బడ్జెట్‌కు చేదోడుగా నిల ని మంత్రి వివరించారు. ప్రాంతీయ అసమానతలకు తావు లేకుండా బడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఆపామని వైసీపీ చెప్పడం అబద్ధమని మంత్రి ఖండించారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్జీటీ ఆదేశాలతో రాయలసీమ ఎత్తిపోతలు ఆపేశారని, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే కనీసం దానివైపు చూడని వ్యక్తి జగన్ అని విమర్శించారు. అధికారం కోసం ప్రతిసారీ పెత్తందార్లు రాయలసీమ పేరుతో మాట్లాడతారని మండిపడ్డారు. ఎన్టీఆర్ మాత్రమే రాయలసీమ గురించి చిత్తశుద్ధితో పనిచేస్తే.. చంద్రబాబు దాన్ని కొనసాగించారని తెలిపారు. మంచి చేసినప్పుడు చెప్పడంతో పాటు.. అవతలి వారి తప్పులు కూడా చెప్పాలన్నారు. రాజకీయ నిరుద్యోగులంతా ఒక చోట చేరి.. రాయలసీమ గురించి ప్రేమ ఒలకబోస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆత్మీయ సమావేశం హాజరుకానున్న సీఎం



**విజయవాడ, మార్చి 6:** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సాయంత్రం ఆత్మీయ సమావేశం జరుగనుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సాయంత్రం 6:00 గంటలకు విజయవాడ పటమట డొంక రోడ్డులోని ఆంత్రా లక్స్ ఫంక్షన్ హాల్‌లోఈ కార్యక్రమం జరగనుందని... ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని చెప్పారు. కార్యక్రమంలో ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడల్లో విజయం సాధించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేయనున్నారని వివరించారు. తరువాత ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర సభ్యులతో కలిసి విందులో పాల్గొననున్నారని చెప్పారు. సభ్యులందరూ సాయంత్రం 6:00 గంటలకు ముందుగానే సభా ప్రాంగణానికి చేరుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు.

# 'అమెరికా అనుమతితోనే రష్యా చమురు కొనాలా ఎంతకాలం బ్లాక్ మెయిల్' కేంద్రానికి కాంగ్రెస్ ప్రశ్నలు



**న్యూ ఢిల్లీ :** భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడానికి అమెరికా 30 రోజుల మినహాయింపు ఇవ్వడంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశ స్వావలంబన, సార్వభౌమాది కారంపై ప్రశ్నలు లేవనెత్తుతూ కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు నిలదీశారు. అమెరికా అనుమతి లేకుండా భారత్ తన ఇంధన అవసరాల కోసం నిర్ణయాలు తీసుకోలేదా అని వారు ప్రశ్నించారు.ట్రంప్ కొత్త ఆట!కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ప్రభుత్వం భారత్‌కు 30 రోజులపాటు రష్యా చమురు కొనుగోలు చేయడానికి మినహాయింపు ఇచ్చిన విష యాశి స్తోందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక మంత్రి ప్రకటించిన వేవర్‌పై ఆయన స్పందిస్తూ ఒక చిన్న కవితా రూపంలో విమ ర్శలు చేశారు. "ట్రంప్ కొత్త ఆట, దిల్లీ మిత్రుడికి చెప్పాడు, పుతి న్ నుంచి చమురు తీసుకోండి, కానీ ఎంతకాలం? ఇదే అమెరికా బ్లాక్‌మెయిల్" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.మరో కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ కూడా ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నిం చారు. అమెరికా నుంచి వచ్చిన ప్రకటన భాషను ఆయన తీవ్రం గా విమర్శించారు. "30 రోజుల మినహాయింపు ఇస్తున్నాం" అనే విధంగా అమెరికా మాట్లాడటం నూతన సామ్రాజ్యవాద ధోరణిని ప్రతిబింబిస్తోందని అన్నారు. భారత్ తన ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అమెరికా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందా?" అని ఆయన ప్రశ్నించారు.కేంద్రం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్‌భారత్ ప్రభుత్వం ఈ అంశంపై మౌనం పాటించడం కూడా ఆందోళన కలిగిస్తోందని మనీశ్ తివారీ పేర్కొన్నారు. సాధారణంగా ఎక్కువగా మాట్లాడే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం స్పందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. దేశ సార్వభౌమాధికారానికి ఇది సంబంధించిన అంశమని, కేంద్రం దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.దిల్లీలో నిజంగా ప్రభుత్వం ఉందా?కాంగ్రెస్ మరో సీనియర్ నేత రణదీప్ సింగ్ సుర్జేవాలా కూడా ఈ విషయంపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ప్రభుత్వం భారత్ స్వతంత్రతను రోజూ రాజీ పడుతోందని ఆయన ఆరోపించారు. చమురు ధరలు పెరుగుతున్న సమయంలో, అలాగే హర్మూజ్ జలసంధి సమస్యల కారణంగా సరఫరాలు ప్రభావితమవుతున్న పరిస్థితిలో భారత్ తన ఇంధన అవసరాల కోసం నిర్ణయాలు స్వతంత్రంగా తీసు కోవాలని ఆయన పేర్కొన్నారు. మొదట అమెరికా భారత్‌కు రష్యా చమురు కొనొద్దని చెప్పిందని, తర్వాత 30 రోజులపాటు కొను గోలు చేయడానికి అనుమతి ఇస్తోందని సుర్జేవాలా వ్యాఖ్యా నించారు. ఈ పరిణామాలు చూస్తుంటే దిల్లీలో నిజంగా ప్రభు త్వం ఉందా? అన్న సందేహం కలుగుతోందని ఆయన విమర్శి ంచారు.ఈ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ చేసిన ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల కారణంగా, ముఖ్యంగా హార్ముజ్? ద్వారా జరిగే చమురు రవాణా అంతరాయం కలగడంతో తాత్కాలిక చర్యగా ఈ వేవర్ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రపంచ మార్కె ట్‌లో చమురు సరఫరా అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు అమెరికా పేర్కొంది. ప్రస్తుతం సముద్రంలో నిలిచిపోయిన రష్యా చమురు సరఫరా కొనసాగేందుకు మాత్రమే ఈ 30 రోజుల మినహాయింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ తాత్కాలిక నిర్ణయం వల్ల రష్యాకు పెద్దగా ఆర్థిక లాభం ఉండదని కూడా అమెరికా అధికారులు పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపట్టిన ఇంధన విధానాల వల్ల అమెరికాలో చమురు, వాయు ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకుందని స్కాట్ బెసెంట్ తెలిపారు. భారత్ అమెరికాకు కీలక భాగస్వామి దేశమని, భవిష్యత్తులో అమెరికా నుంచి చమురు కొనుగోళ్లు పెంచుతుందని తమకు నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం, ముఖ్యంగా ఇరాన్ చర్యల వల్ల ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఒత్తిడి పెరిగిందని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ మార్కెట్‌కు చమురు సరఫరా నిలిచిపోకుండా ఉండేందుకు తాత్కాలికంగా భారత్‌కు ఈ సడలింపు ఇచ్చినట్టు వివరించాయి.

# గణపతి జనజీవన స్రవంతిలోకి రండి.. నేను మీతో పనిచేస్తా': గోనె ప్రకాశ్ రావు



**న్యూఢిల్లీ, మార్చి 6:** మావోయిస్టు నేత గణపతి(ముప్పాళ్ల లక్ష్మణరావు) లొంగిపోయారని వార్తలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. గణపతి జనజీవన స్రవంతిలోకి రావాలని, తుపాకీ వదిలేసి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. గణపతి కుమారుడు ముప్పాళ్ల శ్రీనివాస్ (వాసు) వాయిస్ మెసేజ్‌ను అనుమతి లేకుండా మీడియాకు షేర్ చేశానని.. దానికి మీడియా ముఖంగా క్షమాపణలు కోరుతున్నానని గోనె ప్రకాష్ రావు తెలిపారు.గణపతి ఆరోగ్యం అంతగా బాగాలేదని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. గద్దర్ కూడా తుపాకీ వదిలి రాజ్యాంగ బద్ధంగా న్యాయం జరుగుతుందని నమ్మారని.. అలాగే గణపతి కూడా బయటకు వచ్చి సమాజానికి సేవ చేయాలని సూచించారు. తాను కూడా గణపతితో కలిసి పనిచేస్తానని గోనె ప్రకాశ్ రావు పేర్కొన్నారు. మావోయిస్టు నేత దేవ్‌జీ రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నారని.. ఆయన కోరుట్ల నుంచి పోటీ చేసే అవకాశం ఉందని తెలిపారు. దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిని పోలీసులు ఎన్‌కౌంటర్ చేయాలనుకుంటే చేయవచ్చని.. కానీ అలా చేయకుండా తీసుకొచ్చారని చెప్పారు.సీతక్క.. దళం నుంచి వచ్చి రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. నక్సల్స్ అంతం అనేది ఉండదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి 31లోపు మావోయిస్టులకు డెడ్‌లైన్ పెట్టిందని గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడైనా నక్సలైట్లు ఉంటే ఎన్‌కౌంటర్ చేయకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు సూచించారు.

# సివిల్స్ ఫలితాలు విడుదల.. సత్తా చాటిన తెలుగు అభ్యర్థులు




**న్యూఢిల్లీ, మార్చి 06:** సివిల్స్ పరీక్ష ఫలితాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) శుక్రవారం విడుదల చేసింది. ఈ పరీక్షల్లో అనూజ్ అగ్నిహోత్రి ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించారు. రాజేశ్వరి సువే రెండో స్థానంలో నిలిచారు. ఆకాన్ష్ ధుల్ మూడో ర్యాంక్ పొందారు. రాఘవ్ ఝున్‌ఝున్ వాలా నాలుగో ర్యాంక్ సాధించారు. ఈ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల్లోని అభ్యర్థులు సత్తా చాటారు. సృజన (55వ ర్యాంక్), డీఎస్‌కే ప్రచేత్ (193వ ర్యాంక్), ఎస్. వర్షిత్‌రెడ్డి (259వ ర్యాంక్), ఎం.పవన్‌కుమార్‌రెడ్డి (297వ ర్యాంక్), వి. విక్రమసింహారెడ్డి (541వ ర్యాంక్), గుమ్మల శ్వేత (573వ ర్యాంక్), పోతుపురెడ్డి భార్గవ్ (537వ ర్యాంక్), పుదారి రాహుల్ (748వ ర్యాంక్), కత్తిమాని అనిరుధ్ (786వ ర్యాంక్), కోరపాతుల శ్రీకర్‌రాజు (806వ ర్యాంక్), ఇస్లావత్ శ్రీరామ్ హర్ష (823 ర్యాంక్), కట్టా ప్రత్యూష (908వ ర్యాంక్), గోగుల రాజశేఖర్ (920వ ర్యాంక్), గుగులోతు జితేందర్ నాయక్ (939వ ర్యాంక్) సాధించారు.ఈ పరీక్షా ఫలితాలు విడుదలైన 15 రోజుల్లో వెబ్ సైట్‌లో మార్కులు అప్ లోడ్ చేస్తామని యూపీఎస్సీ ప్రకటించింది. మరిన్ని వివరాలు కోసం ఈ ఫోన్ నెంబర్లు.. 23385271, 23381125, 23098543 సంప్ర దించాలని ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సూచించింది. ఉదయం 10 నుంచి 05.00 గంటల మధ్య సంప్రదించాలని యూపీఎస్సీ స్పష్టం చేసింది.గతేడాది అంటే.. 2025లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిం చారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఆగస్ట్, సెప్టెంబర్‌లో మెయిన్స్ పరీక్షలు చేపట్టారు. వాటిలో అర్హత పొందిన వారికి ఈ ఏడాది ఫిబ్రవరిలో మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ చివరి వడపోతలో మొత్తం 1087 మంది అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఐఏఎస్, ఐఎఫ్ ఎస్, ఐపీఎస్‌తో పాటు గ్రూప్ ఎ, గ్రూప్ బిలో వివిధ సెంట్రల్ సర్వీస్‌లో వీరంతా చేరనున్నారు.

# బిహార్‌లో తొలి బీజేపీ సర్కార్- సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చు



**బిహార్ :** బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లనుండటంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. అయితే బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరు చేపడ్తారనే విషయమై తీవ్రచర్చ మొదలైంది. సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్, దిల్లీ, ఒడిశాలో మాదిరిగా అనూహ్యంగా కొత్తవారికి అవకాశం దక్కే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది.బిహార్‌లో తమ ప్రభుత్వం ఏర్పడాలన్న బీజేపీ కల ఎట్టకేలకు సాకారం కానుంది. 4నెలల క్రితం జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 89స్థానాలతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించటంతో సీఎంగా నీతీశ్‌కుమార్‌ను మార్చటం తథ్యమనే విశ్లేషణలు అప్పుడే మొదలయ్యాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండోసారి జేడీయూ కంటే బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుపొందింది. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం పూర్తిగా కమలం పార్టీ కార్యక్రమంగానే సాగింది. కొత్త మంత్రివర్గంలో సింహభాగంతో పాటు కీలకమైన హోంశాఖను కాషాయదళం దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులతో పాటు పలువురు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆర్జేడీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు తేజస్వీయాదవ్, బిహార్‌లో బీజేపీ మహారాష్ట్ర తరహా రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. దళితులు, ఓబీసీలను వ్యతిరేకించే కమలం పార్టీ సామాజిక కోణంతో తన అజెండా అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు.బడుగు, బలహీన వర్గాలకే సీఎం పీఠం కట్టబెట్టవచ్చనే ఊహాగానాలు1990ల్లో బిహార్ రాజకీయాల్లో అగ్రవర్ణాల ఆధిపత్యానికి ముగింపు పలికిన మండల్ ఉద్యమంతోనే లాలూప్రసాద్ యాదవ్, నీతీష్ కుమార్ కీలక నేతలుగా ఎదిగారు. ఇప్పుడు బీజేపీ కూడా సామాజిక వ్యూహంతోనే బడుగు, బలహీన వర్గాలకే సీఎం పీఠం కట్టబెట్టవచ్చనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. బిహార్ ఉపముఖ్యమంత్రి, హోంశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సామ్రాట్ చౌదరి కోయెరీ- ఓబీసీ సామాజికవర్గానికి చెందినవారు. ఈ వర్గానికి ఇప్పటివరకు సీఎం అయ్యే అవకాశం రాలేదు. ఆయనను పెద్ద నాయకుడిని చేస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రకటించారు. అయితే సామ్రాట్ చౌదరీ ఆర్జేడీ నుంచి వచ్చి పదేళ్లు కూడా కాకపోవడంతో బీజేపీ అధినాయకత్వం ఆయనపై ఎంతవరకు విశ్వాసం చూపుతుందన్నది ఆసక్తి రేపుతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అయోధ్య ఉద్యమ సమయం నుంచి ఏబీవీపీలో, ఆరెస్సెస్‌లో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన బిహార్‌లో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి చెందినవారు. నిత్యానందరాయ్‌కు అవకాశం ఇస్తే అగ్రవర్ణాలు, నీతీష్ కుమార్ వర్గానికి చెందిన కుర్మీలు, ఇతర అత్యంత వెనుబడినవర్గాల నుంచి వ్యతిరేకత రావచ్చని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపికమధ్యప్రదేశ్, రాజస్థాన్, దిల్లీ, ఒడిశా మాదిరిగా ఎవరూ ఊహించని నాయకుడు లేదా అగ్రవర్ణాలకు చెందిన నేతకు సీఎం పీఠం దక్కే అవకాశం ఉందని కొందరు బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మండల్ ఉద్యమం తర్వాత సీఎం పీఠం అగ్రవర్ణాలకు దూరమనే అనుమానాలను యూపీ, రాజస్థాన్, మహారాష్ట్రల్లో చెరిపేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. బిహార్‌లో కూడా అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక జరగొచ్చని బీజేపీ నేతలు అంటున్నారు.నీతీశ్ కుమారుడికి డిప్యూటీ సీఎం !మరోవైపు బీజేపీ ఆధిపత్యంతో జేడీయూలో తమఉనికి పట్ల ఆ పార్టీకి చెందిన కొందరు సీనియర్ నేతల్లో ఆందోళన మొదలైంది. కుటుంబ రాజకీయాలను వ్యతిరేకించే నీతీశ్? కుమార్ తన కుమారుడు నిశాంత్‌ను 2రోజుల క్రితమే రాజకీయరంగ ప్రవేశం చేయించారు. ఆయనకు ఉపముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ం జరుగుతోంది. ఇకముందు పరిస్థితులు పాతరోజుల్లా ఉండకపోవచ్చని, నీతీష్ కుమారుడితో సహా తమ మంత్రులంతా పదవల్లో కొనసాగాలంటే బీజేపీ దయాదాక్షిణ్యాలపై ఆధాంపడాల్సిందేనని ఓ సీనియర్ నేత ఆవేదన వ్యక్తంచేశారు.

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా- బంగాల్‌కు ఆర్.ఎన్.రవి- పలు రాష్ట్రాలకు కొత్త గవర్నర్ల నియామకం




**న్యూఢిల్లీ, మార్చి 6:**దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కొత్త గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ ప్రతిష్టాత్మంగా భావిస్తున్న బంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన ఈ మార్పులు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. బంగాల్ గవర్నర్ సి.వి. ఆనంద బోస్ వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఆనంద బోస్ తన పదవికి రాజీనామా చేసిన తర్వాత ఇతర రాష్ట్రాల గవర్నర్ల మార్పు అనివార్యంగా మారినట్లు తెలుస్తోంది. ఆనంద బోస్ స్థానంలో తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవిని నియమించారు. తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వంతో నిరంతరం విభేదించే ఆర్.ఎన్. రవిని బంగాల్‌కు పంపడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ నియా మకంపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం తనను సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని ఆమె విమర్శించారు.తెలంగాణకు కొత్త గవర్నర్ తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు బదిలీ చేశారు. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలంగాణ నూతన గవర్నర్‌గా రాష్ట్రపతి నియమించారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి గత సెప్టెంబర్ నుంచి ఖాళీగా ఉంది. అమెరికా మాజీ రాయబారి తరన్‌జిత్ సింగ్ నియమించారు. ఇప్పటివరకు దిల్లీ లెఫ్టినెంట్ గవం ర్నర్‌గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లద్ధాఖ్‌కు బదిలీ చేశారు.రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్ బిహార్ నూతన గవర్నర్‌గా నియమితుల య్యారు. లద్ధాఖ్ ఎల్జీగా ఉన్న కవీందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా పంపారు. బిహార్ అసెంబ్లీ మాజీ స్పీకర్ నంద్ కిషోర్ యాదవ్‌ను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు. ఆర్.ఎన్. రవి బదిలీ కావడంతో, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు అదనపు బాధ్యతలు అప్ప గించారు.కొత్త గవర్నర్ల ప్రొఫైల్ తరంజిత్ సింగ్ సంధు- దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్: తరంజిత్ సింగ్ సంధు దౌత్యవేత్త. ఈయన 1988 బ్యాచ్‌కు చెందిన విశ్రాంత ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్‌ఎస్) అధికారి. అమె కాలో భారత రాయబారిగా 2020 నుంచి 2024 వరకు పనిచేశారు.

# సుఖోయ్ యుద్ధ విమాన ప్రమాదం మృతుల్లో ఆపరేషన్ సిందూర్ పైలట్




**న్యూఢిల్లీ, మార్చి 6:**గురువారం అసోంలో గల్లంతైన భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్ ఎస్‌యూ 30 యుద్ధ విమానం కూలిపోగా.. అందులోని ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటనలో మృతిచెందిన పైలట్లను స్క్వాడ్రన్ లీడర్ అనూజ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేశ్ దురాగ్‌కర్ (28)గా గుర్తించారు. వీరిలో పూర్వేశ్ దురాగ్‌కర్ గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన దురాగకర్ పది రోజుల కిందటే తన కుటుంబంతో ఆనందంగా గడిపి, విధుల్లో చేరారు.ఆయన తండ్రి మీడియాతో మాట్లాడుతూ "గతేడాది భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో నా కొడుకు కూడా పాల్గొన్నాడు. ఆపరేషన్ నిలిపివేసిన రెండు వారాల అనంతరం ఈ విషయం మాకు తెలిసింది. సిందూర్ కొనసాగినన్ని రోజులూ మాతో పూర్వేశ్ టచ్‌లో లేదు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తుండటం, యుద్ధ విమానాలను నడపడాన్ని ఎంతో గర్వంగా భావించేవాడు. ఆ అనుభవాలను మాతో పంచుకునేవాడు. బుధవారం (మార్చి 4న) కుటుంబసభ్యులతో మాట్లాడాడు. దేశమాత సేవలో తన ప్రాణాలు అర్పించిన వీరుడైన నా బిడ్డ అందరికీ ఒక స్ఫూర్తిగా నిలుస్తాడు. సుదీర్ఘంగా దేశానికి సేవచేయాలని అనుకున్నాడు కానీ, ఆ కల నెరవేరలేదు" అని పూర్వేశ్ తండ్రి రవీంద్ర కన్నీటిపర్యంతమయ్యారు.సెలవుపై స్వగ్రామానికి వెళ్లిన పూర్వేశ్.. పది రోజుల కిందట కుటుంబం నిర్వహించిన గెట్ టు గెదర్‌లో సంతోషంగా గడిపారు. మార్చి 5న సుఖోయ్ ూబ-30 వీఖ× యుద్ధ విమానం శిక్షణ మిషన్‌లో భాగంగా అసోంలోని జోర్హాట్ ఎయిర్‌బేస్ నుంచి సాయంత్రం 7 గంటల ప్రాంతంలో టేకాఫ్ అయి.. కొద్దిసేపటికే గల్లంతయ్యింది. రాడార్‌తో సంబంధాలు తెగిపోయి 60 కి.మీ.దూరంలోని పర్వత ప్రాంతంలో కుప్పకూలింది. జోర్హాట్ నుంచి బయలుదేరిన ఈ యుద్ధ విమానం చోకిహోలా కింద ఉన్న నిలిప్ బ్లాక్ వద్ద మారుమూల ప్రాంతంలో కూలిపోయినట్టు అధికారులు గుర్తించారు. ఇక, రష్యా తయారుచేసిన ఈ ఫైటర్ జెట్లు.. ఈశాన్య ప్రాంతం భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# రష్యా ఆయిల్ కొనుగోలుకు భారత్‌కు అమెరికా గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, మార్చి 6:**ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా పశ్చి మాసియాలో నెలకున్న పరిస్థితులు, హర్మూజ్ జల సంధి మూసివేతతో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతోన్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో భారత్‌కు తాత్కాలికంగా ఊరటనిచ్చేలా అమెరికా కీలక నిర్ణ యం తీసుకుంది. రష్యా చమురు దిగుమతి చేసుకోడానికి 30 రోజుల పా టు మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెసెంట్ ఎక్స్ (ట్విట్టర్) లో వెల్లడించారు. రష్యా నుంచి ఇండియన్ రిఫై నరీలు ఆయిల్ కొనుగోలు చేయడానికి తాత్కాలికంగా నెల రోజులు మి నహాయింపు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో అంతర్జాతీయ మా ర్కెట్‌లోకి ఆయిల్ సరఫరా అవుతుందని వివరించారు."అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంధన ఎజెండా ఫలితంగా చమురు, గ్యాస్ ఉత్పత్తి ఇప్పటివరకు అత్యధిక స్థాయికి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లోకి చమురు సరఫరా జరి గేలా భారతీయ రిఫైనరీలు రష్యా చమురు కొనుగోలుకు ట్రెజరీ డిపా ర్ట్‌మెంట్ తాత్కాలికంగా 30 రోజుల మినహాయింపును జారీ చేసింది" అని తెలిపారు. అయితే, ఇప్పటికే సముద్రంలో చిక్కుకుపోయిన రష్యా ఆయిల్ ట్యాంకర్ నౌకల నుంచి మాత్రమే ఈ కొనుగోళ్లు జరగాలని ఆయన స్పష్టంచేశారు. దీని వల్ల రష్యానకు ఆర్థికంగా ఎటువంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. వివిధ ఆంక్షల ద్వారా నిరోధించిన నౌకల నుంచి జరిగే లావాదేవీలు సహా చమురు కొనుగోళ్లకు ఏప్రిల్ 3 వరకు అవకాశం ఉం భాగస్వామి అని బెసెంట్ చెప్పారు. భవిష్యత్తులో తమ క్రూడాయిల్ కొనుగోళ్లను భారత్ పెంచుతుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ప్రపంచ ఇంధన మార్కెట్ల స్థిరీకరణ ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్య తీసుకుంది. ఉక్రెయిన్‌తో ఫిబ్రవరి 2022లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా నుంచి భారీగా ఆయిల్‌ను భారత్ దిగుమతి చేసుకుంటోంది.

# కర్ణాటక రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా నిషేధం



**కర్ణాటక:** ప్రభుత్వం ఒక చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడటాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య శుక్రవారం శాసన సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్)ను ప్రవేశపెడుతూ ఈ ప్రకటన చేశారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై పడుతున్న ప్రతికూల ప్రభావాలను అరికట్టడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సిద్ధరామయ్య మాట్లాడుతూ..'పిల్లలకు సోషల్ మీడియా ఒక వ్యసనంలా మారుతోంది. దీంతో మానసిక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒంటరిగా ఉండేందుకే ఆసక్తి చూపిస్తున్నారు, తల్లిదండ్రులతో సమయాన్ని గడప లేకపోతున్నారు. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే కర్ణాటక ప్రభుత్వం కూడా 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది' అని అన్నారు.

# ఈ యుద్ధం ముగిసేదెలా..?

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది.తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది.ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది



అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

---



# పశ్చిమాసియా యుద్ధంలో బాలలు బలి

**• 200 మంది వరకు చనిపోయినట్లు యూనిసెఫ్ ప్రకటన**

**న్యూఢిల్లీ,మార్చి6:** అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. యుద్ధం కారణంగా ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. వారిలో చిన్నారులు కూడా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మొదలైన నాటినుంచి దాదాపు 200 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని తాజాగా యునిసెఫ్ పేర్కొంది. ఇందులో అత్యధికంగా ఇరాన్‌లో 181 మంది మరణించినట్లు వెల్లడించింది. లెబనాన్‌లో (7), ఇజ్రాయెల్ (3), కువైట్(1)లో మృతి చెందినట్లు తెలిపింది. యుద్ధాలు పిల్లలు ప్రారంభించరు.. కానీ, మూల్యం మాత్రం చెల్లిస్తున్నారు అని వ్యాఖ్యానించింది. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇదిలాఉండగా.. అమెరికా- ఇజ్రాయెల్ తొలిరోజు ఆపరేషన్‌లో ఇరాన్‌లోని మినాబ్‌లో ఉన్న ఓ బాలికల పాఠశాలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 160 మందికి పైగా విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది. ఈ దాడిపై తాజాగా యూఎస్ దళాలు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ అధికారులు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు

**• డిమోనా అణు కేంద్రంపై దాడికి ఇరాన్ గురి**

**టెహ్రాన్,మార్చి6:** ఇజ్రాయిల్ దాడులకు ప్రతిదాడులను ముమ్మరం చేసిన ఇరాన్ ఇజ్రాయెల్ అణు రియాక్టర్‌పై గురిపెట్టిందన్న వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయిల్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ తన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను డిమోనాకు రక్షణగా మోహరించింది. ప్రపంచంలోనే అత్యంత దుర్భేద్యమైన ప్రదేశంగా మార్చేసింది. ఇక్కడ యారో-2, 3, డేవిడ్ స్లింగ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. ఇటీవల తన అత్యాధునిక ఐరన్ బీమ్‌ను కూడా ఇక్కడికే తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతేకాదు.. భూగర్భంలో కొన్ని అంతస్తుల కింద తన అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంచినట్లు తెలుస్తోంది. డిమోనాపై దాడి చేయడానికి ఇరాన్ అమ్ములపొదిలో డ్రోన్లు, క్షిపణులు వంటి చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. రియాక్టర్ నుంచి ఇరాన్ 1200-1500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంత దూరం ప్రయాణించేందుకు టెహ్రాన్ అమ్ముల పొదిలో షహెన్ 136 డ్రోన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి. ఇది దాదాపు 50 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. ఇక క్షిపణుల విషయానికి వస్తే సాహబ్-3, ఖైబర్‌షేకన్, ఎమాద్, ఖుర్రంషహర్, ఘద్ర, సెజ్జిల్, సుమర్ వంటి క్షిపణులున్నాయి. వీటి రేంజి 1300 కిలోమీటర్ల నుంచి 2500 కిలోమీటర్ల వరకు ఉంది. ఇవికాకుండా ఫతా-2 హైపర్ సోనిక్ క్షిపణి కూడా ఉంది. ఇది ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా తప్పించుకోగలదు. గతంలో సిరియాతో ఘర్షణ వేళ ఈ రియాక్టర్ సమీపంలో కొన్ని క్షిపణులు పడ్డాయి. ఇజ్రాయెల్ ఏర్పడిన తర్వాత పొరుగు దేశాలు వరుసగా దానితో యుద్ధాలకు



దిగాయి. అమెరికా సాయంతో.. వాటిని ఓడించినా.. ఎప్పటికైనా తన ఉనికికి ముప్పు తప్పదని గ్రహించింది. దీంతో నాటి ప్రధాని డేవిడ్ బెన్ గురియన్ తమ దేశాన్ని అణుశక్తిగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. ఫ్రాన్స్ సాయంతో అణు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు నెగెవ్ ఎడారిలో 'డిమోనా' అనే ప్రదేశంలో ఓ భారీ రియాక్టర్‌ను ఇజ్రాయెల్ నిర్మించింది. ఐరోపా దేశాల టెక్నాలజీ, బ్లూప్రింట్స్, నిపుణుల సాయంతో దీనిని రూపొందించారు. ఇందులోని భూగర్భ బంకర్లలో అణుబాంబులకు వాడే ప్లుటోనియం ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయం అతికొద్దిమందికి మాత్రమే తెలుసు. అలా ఇజ్రాయెల్ అణ్వాయుధం తయారీలో డిమోనా రియాక్టర్ కీలక పాత్ర పోషించింది. ఈ రియాక్టర్‌కు ఉత్తరం వైపు 85 కిలోమీటర్ల దూరంలో జెరూసలెం నగరం ఉంది. ఇక 75 కిలోమీటర్ల దూరంలో ఈజిప్ట్ సరిహద్దులు.. 25 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ ఉన్నాయి. ఒకవేళ దాడి జరిగితే ఇక్కడి నుంచి లీకయ్యే రేడియేషన్ ప్రభావం ఈ దేశాలకు కూడా పాకే ప్రమాదం ఉంది.

---

# యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

**అసలు యుద్ధం మొదలయ్యిందే ఇప్పుడు**

**అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం**

**వాషింగ్టన్,మార్చి6:** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట



వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

# భారత్‌లో యాపిల్ మరో షోరూమ్ షురూ- ఎప్పుడు, ఎక్కడంటే

: అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ భారతదేశంలో మరో రిటైల్ స్టోర్?ను ప్రారంభించేందుకు జోరుగా ఏర్పాట్లు చేస్తోంది. ముంబయి బోరివాలిలో ప్రారంభించనున్న ఈ స్టోర్? బారికేడ్?ను ఇవాళ (ఫిబ్రవరి 13, 2026)న ఆవిష్కరించింది. ఇది కూడా కంపెనీ ఇటీవల ప్రారంభించిన “నోయిడా”, “హెబ్బాల్”, “కోరెగావ్ పార్క్” ఎక్స్‌క్లూజివ్ రిటైల్ స్టోర్ల మాదిరిగానే మన జాతీయ పక్షి నెమలి పింఛాల కళాత్మక థీమ్?ను కలిగి ఉంది.యాపిల్ 6వ షోరూమ్ ఓపెనింగ్ ఎప్పుడు: ఈ కొత్త స్టోర్ ముంబయి నగరంలో యాపిల్ రెండవ, భారత్‌లో ఆరవ షోరూమ్ కానుంది. భారత కాలమానం ప్రకారం ఫిబ్రవరి 26న మధ్యాహ్నం 1 గంటలకు “యాపిల్ బోరివలి” వినియోగదారులకు అందుబాటులోకి రానుంది.ఇకపోతే యాపిల్? మొట్టమొదటి స్టోర్ 2023లో ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ఉన్న జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ప్రారంభమైంది. దీన్ని “యాపిల్ దీఖజ” పేరుతో పిలుస్తున్నారు. ఇది ప్రారంభించిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు కంపెనీ ఇక్కడ మరో రిటైల్ స్టోర్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.యాపిల్ ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో తన ఐదవ రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. డిసెంబర్ 11, 2025న ప్రారంభమైన ఈ స్టోర్ దిల్లీ-చీజ=లో యాపిల్ రెండవ షోరూమ్. ఇది నోయిడాలోని ఖాఖీ మాల్‌లో ఉంది.భారత్‌లో యాపిల్ ఇతర స్టోర్లు:యాపిల్ దీఖజ (ముంబయి): ఈ యాపిల్? స్టోర్? ఏప్రిల్ 18, 2023న జియో వరల్డ్ డ్రైవ్‌లో ప్రారంభమయింది. ఇది దాదాపు 20,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. భారతదేశంలో ఇదే మొట్టమొదటి, అతిపెద్ద యాపిల్ స్టోర్.యాపిల్ సాకేత్ (దిల్లీ): ఈ స్టోర్?ను ఏప్రిల్ ఏప్రిల్ 20,




2023న సెలెక్ట్ సిటీవాక్ మాల్‌లో ప్రారంభించారు. ఇది దాదాపు 6,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.యాపిల్ హెబ్బాల్ (బెంగళూరు): ఈ యాపిల్ స్టోర్‌ను సెప్టెంబర్ 2, 2025న ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఆసియాలో ప్రారంభించారు. ఇది సుమారు 8,000 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంటుంది. ఇది దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి యాపిల్ స్టోర్.యాపిల్ కోరెగావ్ పార్క్ (పూణే): ఇది పుణేలోని కోపా మాల్ కోరెగావ్ పార్క్‌లో ఉంది. దీన్ని సెప్టెంబర్ 4, 2025న ప్రారంభించారు. ఇది సుమారు 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.

# యెజ్డి రోడ్‌స్టర్‌లో స్పెషల్ ఎడిషన్- టీజర్ చూశారా

ద్విచక్ర వాహన తయారీ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ మాతృ సంస్థ అయిన యెజ్డి మోటార్‌సైకిల్ తన “రోడ్‌స్టర్ యెజ్డి రోడ్‌స్టర్?”లో కొత్త ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ బైక్‌ను మార్చి 3, 2026న విడుదల చేయబోతోంది.యెజ్డి మోటార్‌సైకిల్ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా కంపెనీ కొత్త క్రిప్టిక్ టీజర్ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ అప్?కమింగ్ బైక్ గురించి ఎటువంటి కచ్చితమైన వివరాలను వెల్లడించనప్పటికీ, దీని క్యాప్షన్?లో రోడ్‌స్టర్ అనే హ్యాష్‌ట్యాగ్ ఉంది. కంపెనీ ఈ ప్రత్యేక ఎడిషన్?ను నియో-రెట్రో మోటార్‌సైకిల్ ఆధారంగా తీసుకొస్తుందని తెలుస్తోందిఇంకా ఈ టీజర్ ఇమేజ్‌లో నల్లటి ఫుల్-ఫేస్ హెల్మెట్ ధరించిన రైడర్, దాని వైజర్‌పై ఎర్రటి చంద్రబింబాన్ని చూడొచ్చు. అయితే కంపెనీ ఇమేజ్‌లో “ఽష్ట్రఌం ఌంతే’ ఖ , ఈ’ం ఖ ంఌస్త్రఌ” అని పేర్కొంది. ఇంకా ఈ యెజ్డి రోడ్‌స్టర్ స్పెషల్ ఎడిషన్ టీజర్?లోని క్యాప్షన్?లను గమనిస్తే “” అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉంది.దీన్నిబట్టి యెజ్డి రోడ్‌స్టర్ ‘ ప్రత్యేక కాస్మెటిక్ డీటెయిలింగ్, యునిక్ పెయింట్ జాబ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు, ఇది ప్రామాణిక మోడల్ నుంచి భిన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోటార్‌సైకిల్‌లో ఆప్షనల్? యాక్సెసరీలను స్టాండర్డ్?గా అందించవచ్చు, అయితే కంపెనీ దీనిపై పూర్తి వివరాలు ఇంకా నిర్ధారించలేదు.2025 యెజ్డి రోడ్‌స్టర్ డిజైన్: యెజ్డి రోడ్‌స్టర్?లో లేటెస్ట్ వెర్షన్?ను ఇటీవలే ఆగస్టు 2025లో ప్రారంభించారు. ఇందులో కాస్మెటిక్ మార్పులు, మెకానికల్ అప్‌గ్రేడ్‌లు ఉన్నాయి. దీనిలో కొత్త రగ్డ్ రియర్ ఫెండర్, మెరుగైన ఎర్గోనామిక్స్ కోసం అప్డేటెడ్ హ్యాండిల్‌బార్లు, ాజుణ హెడ్‌ల్యాంప్‌లు టెయిల్‌లైట్‌లతో సహా కొత్త లైటింగ్ ఎలిమెంట్స్, అలాగే




కొత్త ఇండికేటర్లు ఉన్నాయి.ఈ బైక్ క్రోమ్ బెజెల్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ సింగిల్-పాడ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. హ్యాండిల్‌బార్‌లలో ఖూదీ టైప్-ూా, టైప్-జ ఛార్జింగ్ పోర్ట్‌లు ఉన్నాయి. ఈ మోటార్‌సైకిల్?లో డ్యూయల్-ఛానల్ాూదీూతో డిస్క్ బ్రేక్‌లు, ట్యూబ్‌లెస్ టైర్‌లతో అల్లాయ్ వీల్స్ అందించారు.2025 యెజ్డి రోడ్‌స్టర్ ఇంజిన్: 2025 మోడల్‌లో అతిపెద్ద మార్పు కొత్త ఆల్ఫా2 334 ఎఎ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్. ఈ ఇంజిన్ 29 ఎప్త్రజూ, 29.8 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మెరుగైన శుద్ధీకరణ, పనితీరు కోసం కంపెనీ ఈ ఇంజిన్?ను అప్‌గ్రేడ్ చేసింది.హార్డ్‌వేర్ విషయానికొస్తే, ఇది ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కుల ద్వారా సస్పెండ్ చేసిన డబుల్-క్రెడిల్ ఫ్రేమ్‌ను, వెనుక భాగంలో ప్రీలోడ్-అడ్జస్టబుల్ ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.

**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**

తనను దర్శించిన భక్తులకు ధర్మార్ధ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్ధం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**

వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**

వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**

పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్ధం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్మాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**

వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**

ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక



తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**

కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్ధుడైన తన శిష్యుడు భైరవనాథుణ్ణి పంపాడు. భైరవ నాథుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాథుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**

ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళు ్ఒంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్ధిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**

తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు ‘జై మాతాకీ’ అంటూ లయ బద్ధంగా చేసే నినాదాలు యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# రానున్న దశకం విమానయానానిదే - శిక్షణ పూర్తి చేసుకున్న పైలట్లకు భారీ డిమాండ్




వైమానిక రంగం క్రమంగా అభివృద్ధి చెందుతోంది. ప్రయాణికుల సంఖ్య పెరుగుతండటంతో ఆ మేరకు విమానాలను సమకూర్చుకునేలా పలు విమానయాన సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. విమానాల సంఖ్యకు తగిన విధంగా పైలెట్?లు, సిబ్బందితో పాటు విమానాల విడిభాగాలు రూపొందించే సంస్థలు, మరమ్మతు - నిర్వహణ చేపట్టే రంగాలకు డిమాండ్ ఏర్పడుతోంది. ఆయా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.విమాన ప్రయాణం వైపు మొగ్గు : విమాన ప్రయాణానికి డిమాండ్ భారీగా ఉంది. తొందరగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చనే ఉద్దేశంతో చాలా మంది విమాన ప్రయాణంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య అవసరాలతో పాటు పర్యాటకుల్లో కొంత మంది విమాన ప్రయాణం వైపు మొగ్గు చూపుతున్నారు. బస్సు, రైలు టికెట్లతో పోలిస్తే విమాన టికెట్ ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రయాణ సమయం ఎక్కువగా ఆదా అవుతుండటమే దీనికి కారణం. దేశంలోని ఎక్కడి నుంచి ఇంకెక్కడికైనా గరిష్టంగా రెండు గంటల సమయమే పడుతుంది.

రానున్న దశకం విమానయానానిదే - శిక్షణ పూర్తి చేసుకున్న పైలట్లకు భారీ డిమాంప్రపంచంలో భారత్?కు మూడో స్థానం : గతంతో పోలిస్తే విమాన ప్రయాణికుల సంఖ్య పెరిగింది. విమానయాన సంస్థలు సైతం టికెట్ ధరలను మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ప్రస్తుతం దేశీయ ప్రయాణికుల సంఖ్య పరంగా ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో ఉంది. డిమాండ్?ను దృష్టిలో ఉంచుకొని విమానయాన సంస్థలు సైతం ఆ మేరకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. విమాన సర్వీసుల సంఖ్య పెంచడంతో పాటు కొత్త విమానాలను కొనుగోలు చేస్తున్నాయి. కేంద్రం సైతం ఈ మేరకు విమానాశ్రయాల సంఖ్య పెంచుతూ వస్తోంది. ఉడాన్ పథకంలో భాగంగా విమానాశ్రయాలను 74 నుంచి 164కు పెంచింది.కొత్తగా మరికొన్ని విమానాశ్రయాలు : వైమానిక రంగం వల్ల హైదరాబాద్?కు లాభం చేకూరనుంది. ఇప్పటికే ఇక్కడ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. కొత్తగా వరంగల్ మామునూర్?లో విమానాశ్రయ కేంద్రానికి కేంద్రం అనుమతి ఇవ్వడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెంలోనూ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. హైదరాబాద్, బెంగళూర్ జాతీయ రహదారి మధ్యలో భూత్పూర్ - అడ్డాకుల మధ్య విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా ఉంది. కేవలం విమానాశ్రాయాలే కాకుండా విమానాల మరమ్మతు నిర్వహణ కేంద్రాలకు డిమాండ్ ఉంది. దీంతో అంతర్జాతీయ సంస్థ అయిన సాఫ్రన్ ఇప్పటికే శంషాబాద్?లో మరమ్మతు, నిర్వహణ, ఓవర్ హాల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. “భారతీయ కంపెనీలకు ప్రపంచ వాణిజ్యరంగంలో మంచి అవకాశం వచ్చింది. దీనితో పాటు విదేశీ కంపెనీలకు సైతం భారత్?లో తమ కంపెనీలను నెలకొల్పేందుకు మంచి అవకాశం ఏర్పడింది. రానున్న దశాబ్దకాలం విమానయాన రంగానికి భారీ అవకాశాలు రానున్నాయి. ఇక్కడి ప్రజల్లో నైపుణ్యాలు పెరుగుతున్నాయి. విమానాయానికి తగిన విధంగా మౌళిక సదుపాయాలు మెరుగవుతున్నాయి. ఇలాంటి సమయాన్ని భారతీయ సంస్థలు వినియోగించుకోవాలి. విదేశీ విమాన రంగ సంస్థలతో భాగస్వాములు కావాలి. ఆ సంస్థల మార్కెట్ దేశంలో విస్తరించేలా చేయాలి.” - జితేంద్ర గవాంకర్, శాఫ్రన్ ఇండియా సీఈఓ పైలట్లకు కూడా భారీ డిమాండ్ : 2005లో 2.2కోట్ల మంది ప్రయాణికుల నుంచి ప్రస్తుతం 15.3కోట్ల ప్రయాణికులకు చేరుకుంది. డిమాండ్?ను దృష్టిలో ఉంచుకొని ఎయిర్ ఇండియా, ఎయిర్ బస్, శక్తి గ్రూప్స్, పవన్ హన్స్ ఇండియా లిమిటెడ్ లాంటి కంపెనీలు కొత్త విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పైలట్లకు కూడా భారీగా డిమాండ్ ఏర్పడింది. ఇటీవల పైలట్లు, విమాన సిబ్బంది విషయంలో కేంద్రం నిబంధనలు విధించింది. పని విరామం విషయంలో రూపొందించిన నిబంధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించాలని విమానయాన సంస్థలను డీజీసీఏ ఆదేశించింది. దీనికి తోడు కొత్త విమానాలు సైతం అందుబాటులోకి వస్తుండటంతో పైలట్లకు భారీగా డిమాండ్ పెరిగింది.మరింతగా ఉపాధి అవకాశాలు : ఓ అంతర్జాతీయ సంస్థ నివేదిక ప్రకారం భారత్?కు రాబోయే 15ఏళ్లలో దాదాపు 30వేల మంది పైలెట్లు అవసరమవుతారని అంచనా. ప్రస్తుతం 10వేల మంది పైలట్లు అందుబాటులో ఉన్నారు. పైలట్ శిక్షణ పూర్తి చేసిన వాళ్లకు మంచి డిమాండ్ ఉంది. విమాన నిర్వహణ, మర్మమతు రంగంతో పాటు విమానం డోర్లు, సీట్లు తయారు చేసే కంపెనీలకు అవకాశాలు పెరుగుతాయి. ఇది వరకు విమానంలో సీట్లు, డోర్లు వంటి వస్తువులన్నీ విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉండేది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనే ప్రస్తుతం డోర్లు, సీట్లను బెంగళూరు, హైదరాబాద్ కేంద్రంగా తయారవుతున్నాయి. దీనివల్ల ఇంజనీర్లు, సిబ్బందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి.మన ఎయిర్?లైన్స్? విమానాలను కొంటున్నాయి. దీంతో ఈ రంగంలో ఉపాధి పెరుగుతుంది. ఉదాహరణకు ఒక విమానాన్ని కొనుగోలు చేస్తే దానికి సరిపోయినంత మందిని ఉద్యోగంలో నియమించుకోవాల్సి ఉంటుంది. రానున్న పదేళ్లలో ఈ రంగంలో ఉపాధి భారీస్థాయిలో ఉండనుంది.” - అవనీంధ్ర, పైలట్దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుండటంతో మధ్యతరగతి ప్రజల ఆదాయం పెరుగుతోంది. ప్రయాణంలో సౌలభ్యం దృష్ట్యా విమాన ప్రయాణంపై ఆసక్తి చూపిస్తుండటంతో ఈ రంగానికి ఎంతో అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఆ మేరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
శనివారం, మార్చి 07, 2026


# ఉచ్ఛ్వాస నిశ్వాసాలు

భరతమాత శ్రేయస్సును..
నిరంతరం ఉచ్ఛ్వాసిస్తూ..
ఆమెకు హానిని తలపెట్టే..
దురాక్రమణలను నిశ్వాసిస్తూ..
ఆమె నుదిటి సింధూర శోభలకు..
అనునిత్యం ఆరాటపడుతూ..
ఆమె దేహాన పారే నదీజలాల్లో..
పంటరాసుల దిగుబడిని దర్శిస్తూ..
నేలతల్లిపై వీచే గాల్లో ప్రాణవాయువై...
భూమాత సిగలో మల్లెల సుగంధమై..
ఆమె నుదుట చిరునవ్వుల పువ్వునై..
మట్టిమాత ఒడిలో మెరిసే చిన్నారినై..
తల్లి గుండెల్ని పిండేసే కాలుష్య కోరల్ని..
నిర్దాక్షిణ్యంగా తెగనరికే పదునైన కత్తినై..
ఆమె సుతిమెత్తని దివ్య పాదాలకు..
సదా సురక్షను కల్పించే పాదరక్షనై..
ఆమె ముద్దు బిడ్డల్లో నేనొకడినై..
భూమాత శిరస్సుపై పొదిగిన కిరీటంలో..
అద్వితీయ వజ్రపు ధగధగనై..
ఆమె ఆనంద జ్యోతులకు ఇంధనమై..
భరతమాత సంతోష విందులకు..
తానే స్వయం సిద్ధ అమృతాహారమై..
సకల జీవకోటి ఉత్సాహానికి..
తానే అంతులేని ఆరాట పోరాటమై..
భూభారతి ధరించిన హరిత చీరపై..
తానే ఒక పచ్చటి బాపూ బొమ్మయై..
ఆమె దివ్యశక్తికి తానే మూలమై..
భరతమాత గుండెల్లో ప్రవహించే..
రుధిర ప్రవాహ సముద్రమవుతా !

మధుపాళీ

# పెనుగంచిప్రోలు మండలంలో పర్యటిస్తున్న ఎన్ఐటీఐ.ఏఏవైఓజీ అధికారి...






**ఎన్టీఆర్ జిల్లా మార్చి 6** పెనుగంచిప్రోలు .గ్రామలోనిఈరోజున..నీతి ఆయోగ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం, సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాధిక మూలయా పెనుగంచిప్రోలు మండలాని సందర్శించారు, ఈ సందర్భంగా ముళ్లపాడు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని, చెత్త సేకరణ కేంద్రాన్ని, పలు ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను, ప్రభుత్వ వైద్యశాల, అలాగే ఆయా శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందుతున్న సేవలు మరియు పథకాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు,అదేవిదంగా ఆస్పిరషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం క్రింద చేపడుతున్న కార్యక్రమాల అమలు స్థితి లక్ష్యల సాధన ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాల పై సంబంధిత అధికారులతో చర్చించారు, ఈ పర్యటనలో ఎంపీడీవో, జీ.శ్రీను.ఎమ్మార్వో, శాంతి లక్ష్మీ .సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ప్రాథమిక ఆరోగ్య డాక్టర్ అనురాధ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# భారీగా గంజాయి పట్టివేత: రూ. 14 కోట్ల విలువైన సరుకు స్వాధీనం!



**జీలుగుమిల్లి /ఏలూరు 06** పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించి భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 598 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడించారు. డీసీఎం వ్యాన్‌లో గుట్టుచప్పుడు కాకుండా రవాణా ఒక మినీ డీసీఎం వ్యాన్ లోని ట్రే లలో గంజాయిని ఉంచి రవాణా చేస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై తక్షణమే స్పందించిన జీలుగుమిల్లి పోలీసులు నిఘా పెట్టి, వాహనాన్ని అడ్డుకొని తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా నిల్వ ఉన్న గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. వీటి మార్కెట్ విలువ సుమారు 14 కోట్ల రూపాయల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పోలీసుల కీలక పాత్ర గంజాయితో పాటు రవాణాకు ఉపయోగించిన మినీ వ్యాన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ భారీ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించిన అధికారులను ఎస్పీ అభినందించారు.జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుష్మిత్ రామనాధన్, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు ఈ మీడియా సమావేశంలో పాల్గొని వివరాల ను వెల్లడించారు.అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకున్న జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ క్రాంతి కుమార్ మరియు వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసిం చారు. నిఘా కఠినతరం జిల్లాలో అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, గంజాయి సాగు లేదా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింత కఠినతరం చేస్తామని తెలిపారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్మించనున్న రాజగోపురం శంకుస్థాపన కార్యక్రమంలో

### మాజీ మంత్రి, కెడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం





**ఎన్టీఆర్ జిల్లా మార్చి 6** నందిగామ మండలం కూడలి దాములూరు శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్మించనున్న రాజగోపురం శంకుస్థాపన కార్యక్రమంలో, వేద పండితుల మంత్రోచ్చారణల ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాల మధ్య జరిగిన పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, కెడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను శాసనసభ్యుడుగా ఉండగా ఆలయం పున్న నిర్మాణం జరిగిందని మళ్లీ రాజగోపురం శంకుస్థాపన రావడం దైవనుగ్రహంగా భావిస్తున్నానని రాజగోపురం నిర్మాణం దేవస్థాన వైభవాన్ని మరింత పెంచుతూ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రముగా నిలుస్తుందని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నిర్వాహకులు, దాతలు మరియు గ్రామ ప్రజలను అభినందిస్తూ, ఈ పవిత్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో వేద పండితుల పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధికారులు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నెట్టెం రఘురాం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్,ఆలయ ఈవో నరసింహమూర్తి,చైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు,గాదెల రామారావు,తోట నాగమల్లేశ్వరరావు,మండవ, కృష్ణకుమారి మండవ రాజేంద్రప్రసాద్ కోవెలమూడివెంకటేశ్వరరావు చెరుకూరు హైమారావు లగడపాటి శ్రీనివాసరావు,చల్లా తులసిరావు చింతోటి సాంబశివరావు, మన్నేపల్లి వినయ్ కుమార్ కొండ్రగంటి వెంకటేశ్వరరావు,యనమదల గోపీ, చెరుకూరు గాంధీ గాదెల వీరబాబు,వడ్డెబోయిన నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు

# సరసమైన ధరలకు నాణ్యమైన మందులు - జనరిక్ ఔషధాలు

### (07 మార్చి "జనరిక్ ఔషధాల దినోత్సవం" సంధర్భంగా)

భారత ప్రభుత్వ రసాయనాలు-ఎరువుల మంత్రిత్వశాఖ నేతృత్వంలో ప్రతి ఏటా 01 మార్చి నుంచి 07 మార్చి వరకు "జన ఔషధి వారోత్సవాలు" పెద్ద ఎత్తున నిర్వహించబడుతున్నాయి. ఈ వారోత్సవాల చివరి రోజు 07 మార్చి రోజున "జనరిక్ ఔషధాల దినోత్సవం" లేదా "జన ఔషధి దివస్" కూడా పాటించడం గత 8 ఏండ్లుగా ఆనవాయితీగా మారింది. దేశవ్యాప్తంగా 250కి పైగా ప్రత్యేక కేంద్రాల ద్వారా ఉచితంగా ఆరోగ్య తనిఖీ శిబిరాలు నిర్వహిస్తోంది. సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమా లక్ష్యంగా 8వ జనరిక్ ఔషధాల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతున్నది. జనరిక్ ఔషధాలు, ఇన్ఫెక్షన్లు, దీర్ఘకాలిక వ్యాధులు, పిల్లల సంరక్షణ, నెఫ్రాలజీ, మధుమేహం, కంటి పరీక్షలు, ఫిజియోథెరపీ లాంటి సేవలు ఈ కేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు ఉచితంగా అందుతున్నాయి. జనరిక్ ఔషధాలు భద్రత, నాణ్యత, సామర్థ్యాలకు ప్రతీకల్ని తెలుసుకోవాలి. బ్రాండెడ మందులకు సమానమైన ప్రత్యామ్నాయమైన ఔషధాలుగా జనరిక్ ఔషధాలు పేద ప్రజలకు ఆర్థిక భద్రతను, ఆరోగ్య సురక్షను కలిగిస్తున్నాయి.

జనరిక్ ఔషధాల దినోత్సవం-2026:

"ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన" కింద స్థాపించబడిన ప్రధానమంత్రి జన ఔషధం కేంద్రాల ద్వారా తక్కువ ధరలకు నాణ్యమైన ఔషధాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. "జన ఔషధీ సప్తాహ్ (జనరిక్ ఔషధాల వారోత్సవాలు)" వేదికగా ఉచిత సాధారణ పరీక్షలు, రక్త పరీక్షలు, రక్తపోటు పర్యవేక్షణ, థైరాయిడ్ పరీక్షలతో పాటు విస్తృత శ్రేణి సేవలను అందిస్తున్నారు. ఈ శిబిరాల్లో జనరిక్ ఔషధాలను ఉచితంగా అందిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 18,000లకు పైగా జన ఔషధి కేంద్రాలు పని చేస్తున్నాయి. మార్చి 2027 నాటికి వీటిని 25,000 వరకు పెంచడానికి పటిష్ట చర్యలు అమలు చేస్తున్నారు. బ్రాండెడ ఔషధాల ధరలతో పోల్చితే జనరిక్ ఔషధాల ధరలు 30 - 80 శాతం వరకు తక్కువగా ఉండడం వల్ల సామాన్య రోగులకు జనరిక్ ఔషధ కేంద్రాలు వరంగా మారుతున్నాయి.

ధరలు తక్కువ - నాణ్యత ఎక్కువ : జనరిక్ ఔషధాలు:

జన ఔషధి దివస్-2026 ఇతివృత్తంగా "జన ఔషధి సస్తీ భీ, భరోసే మంద్? భీ, సహత్ కీ బాత్, బచత్ కే సాథ్ (చవకైన, నాణ్యమైన జనరిక్ ఔషధాలతో సంపూర్ణ ఆరోగ్యం)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. జన ఔషధీ కేంద్రాలను గుర్తించడానికి , మందులను పొందడానికి "జన ఔషధీ సుగం" మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తేవడం హర్షదాయకం. "ధరలు తక్కువ నాణ్యత ఎక్కువ" లేదా "దామ్ కమ్ దవాయి ఉత్తమ్" నినాదంతో జన ఔషధీ దినోత్సవం పేద ప్రజల ఆరోగ్య సంరక్షణలో మరింత ఉత్తమమైన సేవలను అందించారని కోరుకుందాం. అధిక ధరలు కలిగిన బ్రాండెడ్ ఔషధాలకు బదులు అత్యంత చవకైన జనరిక్ ఔషధాలను వాడుకుందాం. ఆర్థిక, ఆరోగ్య సంరక్షణకు జనరిక్ ఔషధశ కేంద్రాలను సందర్శిద్దాం. బ్రాండెడ్ మందులు ఆకర్షణీయమైన పేర్లతో అందుబాటులో ఉన్నప్పటికీ, జనరిక్ ఔషధాలు మాత్రం ప్రధాన రసాయన సమ్మేళనం పేరుతో అమ్మబడుతాయి.

సృజనాత్మకత,ఊహాశక్తిని ప్రదర్శించడం ద్వారా ఉత్సాహ భరితమైన జనరిక్ ఔషధ కేంద్రాల వేడుకలులో చురుకుగా పాల్గొందాం. పౌర సమాజాన్ని జనరిక్ ఔషధాల పట్ల చైతన్యం కలిగిద్దాం. నాణ్యతలో రాజీ పడని జనరిక్ ఔషధాలు, నేడు మార్కెట్‌ను ముంచెత్తుతున్న బ్రాండెడ్ మందులకు పోటీగా, "బయోఈక్వవలెంట్" నిలబడుతున్నాయని గమనించి పేద ప్రజలు చైతన్యవంతులై జనరిక్ మందులను విధిగా వాడాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# పోషకాహార విలువల చిరునామా - తృణధాన్యాలు

### (07 మార్చి "జాతీయ తృణధాన్యాల దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచంలో అతి పెద్ద పంటలుగా, ప్రధాన ఆహార పదార్థాలుగా తృణధాన్యాలు గుర్తించబడ్డాయి. తృణధాన్యాల చరిత్ర, సంస్కృతి, పోషక విలువలను గౌరవిస్తూ, వాటి వినియోగాన్ని పెంచవలసిన అవసరాన్ని చర్చించడానికి ప్రతి ఏట 07 మార్చి రోజున "జాతీయ తణధాన్యాల దినోత్సవం (నేషనల్ సిరీల్స్ డే)" పాటించడం అనాదిగా కొనసాగుతూ వస్తున్నది. నిర్వహించడం జరుగుతుంది. అల్పాహారం, భోజనం, స్నాక్స్, కిచిడీ, సంగటీ, రొట్టెలు, ఊతప్పం, రూపంలో రుచికరమైన తృణధాన్య వంటకాలను 19వ శతాబ్దం నుంచి మానవాళి తమ ఆహారంగా తీసుకుంటున్నది. ఫైబర్, ప్రోటీన్లు, ఖనిజ లవణాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్న గడ్డిజాతి చిన్న గింజల పంటను తృణధాన్యం అని పిలుస్తున్నాం. ఇవి శక్తిని ఇవ్వడంతో పాటు బరువును తగ్గించడం,మధుమేహాన్ని నియంత్రించడం లాంటి ప్రయోజనాల తో ఆరోగ్యకరమైన 'సూపర్ ఫుడ్స్'గా గుర్తించబడింది.


తృణధాన్యాల పోషక విలువలు:

రాగులు, సజ్జలు, జొన్నలు, కొర్రుల, సానలు, ఓట్స్, మిల్లెట్స్, క్వినోవా, బుక్వీట్ లాంటి చిరుధాన్యాలతో పాటు సాధారణ ఆహార పదార్థాలైన బియ్యం, గోధుమలు, మొక్కజొన్నలు కూడా తృణధాన్యాల వర్గంలోకి వస్తాయి. పోషక విలువలు అధికంగా తృణధాన్యాల్లో పిండి పదార్థాలు, పీచు పదార్థాలు, ఐరన్/ఫోలిక్ ఆసిడ్/విటమిన్ బి/కాల్షియం/జింక్/మెగ్నీషియం/ ఫాస్పరస్/ మాంగనీస్/కాపర్ లాంటి అత్యవసర పోషకాలు ఉంటాయి. తృణధాన్యాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్స్ తగ్గడం, జీర్ణక్రియ మెరుగుపడడం, గుండె ఆరోగ్యం కలగడం, ఆరోగ్యకర కొవ్వులు పెరగడం కూడా అనుభవంలోకి వస్తుంది. చెడు కొవ్వులను కరిగించడం, రక్తహీనతను నియంత్రించడం, మలబద్ధకం తగ్గడం, ఎముకల దృఢత్వం, జీర్ణక్రియ మెరుగుపడడం, ఆకలి అదుపు కావడం, . ప్రతి రోజు ఉదయం రుచికరమైన అల్పాహారంగా తృణధాన్య ఆహార పదార్థాలు ఉపయోగపడుతున్నాయి. తృణధాన్యాల ద్వారా పిండి ఆధారిత ఆహార పదార్థాలతో పాటు మద్యం తయారీలో, పశుగ్రాసం రూపంలో కూడా వాడుకోవడం కొనసాగుతున్నది.

తృణధాన్యాలతో నూతన వంటకాల పోటీలను నిర్వహించడం, వాటి పోషక విలువలను విద్యార్థులకు తెలియజేయడం, తృణధాన్యాలతో విందులు, వాటి చరిత్రను వివరించడం, మానవాళితో వాటి విడదీయరాని సంస్కృతులను చర్చించడం, సామాజిక మాద్యమాల్లో వాటి ప్రాధాన్యతలను వివరించడం లాంటి కార్యక్రమాలకు జాతీయ తృణధాన్యాల దినోత్సవం వేదిక కావాలి. తృణధాన్యాలను రోజువారీగా అన్నం, రొట్టెలు, ఇడ్లీ, దోశ లాంటి ఆహార పదార్థాల రూపంలో తీసుకోవడం జరుగుతోంది. దాదాపు 8,000 ఏండ్ల నాటి నుంచి తృణధాన్యాల సాగు జరుగుతోంది. 20వ శతాబ్దంలో హరిత విప్లవం ద్వారా తృణధాన్యాల ఉత్పాదకత గణనీయంగా పెరిగింది.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రమాదాల నివారణే లక్ష్యం గా జంగారెడ్డి గూడెం లో బాణా సంచా నిల్వ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్.



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 6** వారు జంగారెడ్డి గూడెం ఏఎస్పీ శ్రీమతి సుస్మిత ఆర్ ఐపీఎస్ వారు, ట్రైనీ ఐపీఎస్ జయ శర్మ గారు మరియు ఇతర అధికారులు బాణాసంచా నిల్వ కేంద్రాల్లో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ వారు ఈ రోజు అనగా 06.03.2026 వ తేది నాడు జంగారెడ్డి గూడెం లోని హోల్‌సేల్ టపాకాయల దుకాణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.శ్రీ వెంకట సాయి దుర్గా ఏజన్స్ ఫైర్ క్రాకర్స్ యజమాను లకు జారీ చేసిన ముఖ్యమైన సూచనలు మరియు ఆదే శాలు అగ్ని ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు యజమా నులకు ఈ క్రింది భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు.ప్రతి నిల్వ కేంద్రం వద్ద పని చేసే స్థితిలో ఉన్న ఫైర్ ఎక్స్‌టింగూషర్లు ఇసుక బకెట్లు మరియు తగినంత నీటి నిల్వ ఉండాలని ఆదేశించారుఅనుమతించబడిన పరిమితికి మించి బాణా సంచాను నిల్వ చేయ కూడదని, గడువు ముగిసిన లైసెన్స్‌లను వెంటనే రెన్యూవల్ చేసుకోవాలని స్పష్టం చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను పక్కాగా నిర్వహిం. చాలని సూచించారునిల్వ కేంద్రాల్లో విద్యుత్ వైరింగ్ లోపాలు లేకుండా చూసు కోవాలని, షార్ట్ సర్క్యూట్లకు అవకాశం ఇవ్వకూడదని హెచ్చ రించారు.గోడౌన్ల లోపల మరియు పరిసరాల్లో పొగతాగడం పూర్తిగా నిషేధించాలని, ప్రమాదం అని తెలిపే హెచ్చరిక బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సులభంగా బయటకు వచ్చేలా ఎగ్జిట్ పాయింట్లు ఉండాలని, నిల్వ ఉంచిన టపాకాయల బాక్సులను క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారునిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, సదరు దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేసేందుకు సిఫార్సు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా నిల్వ చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు అక్రమ బాణసంచా నిలవలు గాని తయారీదారులు యొక్క సమాచారాన్ని డయల్ 112 కు గానీ ఏలూరు పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 832959175 ఫోన్ నెంబర్ కు సమాచారం అందించిన ఎడల వెంటనే చర్యలు తీసుకుంటా మని, సమా చారం అందించిన వారి యొక్క వివరాలను గోపికంగా ఉంచుతామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియ చేసినారు.జిల్లా ఎస్పీ గారి తో పాటు గా జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ ఎం వి సుభాస్ ఎస్ఐ వీర ప్రసాద్

# ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడానికి చూస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి




**ఎన్టీఆర్ జిల్లా మార్చి 6**


వత్సవాయి మండలంకన్నెవీడు గ్రామంలోని ఈ రోజున రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి,ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడానికి చూస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కన్నెవీడు గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర లో భాగంగా రచ్చబండ కార్యక్రమం చేపట్టారు. జగ్గయ్యపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కర్నాటి అప్పారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయి గత కొన్ని సంవత్స రాలైనా ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్య మంత్రిగా పనిచేసి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం రోజున తొలి సంతకం రైతుల కోసం ఉచిత విద్యుత్ మీద తొలి సంతకం పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఏ పథకం పెట్టిన బడుగు బలహీన వర్గాల కోసం రైతుల కోసం పనిచేశారని అన్నారు. అంతేకాకుండా వ్యవసాయానికి గిట్టుబాటు ధరలు కల్పించారని, రుణమాఫీ, ట్రిప్స్, ఇరిగేషన్, 108, బీమా పథకాలు, ఆరోగ్య శ్రీ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు ప్రతి పేదవాడు కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రికి వెళ్లి పెద్దపెద్ద రోగాలను నయం చేయించుకోవాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఫీజు రియంబర్స్మెంట్ పెట్టడంతో ప్రతి విద్యార్థి ఇంజనీర్లు ,డాక్టర్లుగా, పీజీలు, ఎంబీఏ లు, ఎంసీఏలు చదువుకుంటున్నారని అన్నారు. ప్రతి డ్వాక్రా గ్రూప్ మహిళలకు పావలా వడ్డీ రుణాలు ప్రవేశ పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఇల్లు లేని వారికి పక్కా నివేశ స్థలాలు, పక్కా గృహాలు, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న హయాంలో గ్రామాల్లో కూలీలు వలస పోతున్నారని పస్తులు ఉంటున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకొస్తే అప్పుడు పాలకులు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుతో ప్రవేశపెట్టారని వంద రోజులు పని కల్పించాలని లక్ష్యంతో గ్రామ స్వరాజ్యం రావాలనే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెడితే నేడు బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు మార్చి బి.బి. రామ్ పేరు పెట్టడం చాలా దారుణం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం. ప్రతిపక్షం కూడా ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై మాట్లాడకపోవడం చాలా అస్పస్పదంగా ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కూటమి పార్టీ బిజెపికి తొత్తులుగా మారారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలుకి దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఆటో చార్జీలు కూడా ఇచ్చేవారని, మంచినీళ్లు ఇచ్చే వారని,టెంట్లు వేసేవారని,పనిముట్లు ఇచ్చేవారని, మజ్జిగ ప్యాకెట్లు సైతం ఇచ్చేవారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పథకం పై తూట్లు పొడ వటానికి చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కర్నాటి అప్పారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్, రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే మస్తాన్ వలి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రేపాల మోహన్ రావు, రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు కామా ప్రభాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ జగ్గయ్య పేట పట్టణ అధ్యక్షులు నరిగిరి నరసింహారావు, అన్నే పాకవెంకటేశ్వర్లు, బంక ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

# చిత్రలేఖనంలో జిల్లా స్థాయి విజేత హర్షిణి




**రాజంపేట,మార్చి 6 :**కడప జిల్లా రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థిని హర్షిణి జిల్లా స్థాయి వైజ్ఞానిక వారోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో తృతీయ స్థానం విజేతగా నిలిచి మెమెంటో ప్రశంసా పత్రం సాధించినట్లు ప్రధానోపాధ్యురాలు కె.భారతి తెలిపారు. రాయచోటిలో శుక్రవారం సర్వశిక్షాభియాన్ ఏపీఓ అనురాధ చేతుల మీదుగా గైడ్ రాజయ్య సారధ్యంలో ఓ కార్యక్రమంలో అందుకున్నారు.

## నూతన వధువువరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా మార్చ్ 7పరిగి డివిజన్ :**(పూడూరు) మన్నెగుడలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువువరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పూడూరు మాజీ ఎంపీపీ మల్లేశం నర్సింహ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైస్ కాన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## కాళ్ళపూర్ రైతులకు అండగా మహేష్ రెడ్డి.

### ఆనాడు లగచర్ల, నేడు కాలాపూర్ , రాపోల్....



**కరాబాద్ జిల్లా మార్చ్ 7** పరిగి డివిజన్ పరిధిలోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న ఇండస్ట్రియల్ పార్క్ కోసం 1200 వందల ఎకరాల భూమి కోల్పోతున్న కల్లాపూర్, రాపోల్ రైతులు....కల్లాపూర్, రాపోల్ రైతులకు అండగా ఉంటాం అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు, ఉన్నత అధికారుల దగ్గరకి వెళ్లి , న్యాయ పోరాటం చేస్తాం అని , రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని, ప్రభుత్వంలో కోట్లడడానికి అయినా సిద్ధంగా ఉన్నాం అని, కొప్పుల మహేష్ రెడ్డి గారు తెలిపారు.....పేదల ఇల్లమీదికి బుల్లోజర్లు ,రైతుల భూములను దోచుకోవడం తప్ప ,, రైతులకు , ప్రజలకు మంచి చేద్దాం అనే, ఆలోచల లేదు అని , రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్తారు అని, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు... ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

## ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య





**శంకరపట్నం: /మార్చి/06:** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో శుక్రవారం తణుకు సప్న(42) అనే మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం కొత్తగట్టు గ్రామానికి చెందిన తణుకు సురేష్ మొలంగూర్ గ్రామ శివారులో రైస్ మిల్లును నిర్వహిస్తున్నాడు. సీఎంఆర్ కింద 2021-22 సంవత్సరంలో తీసుకున్న వడ్లు తడిచిపోవడం వల్ల తిరిగి ప్రభుత్వానికి ఇవ్వలేకపోవడం,బ్యాంకులో తీసుకున్న అప్పులకు కిస్తీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో సురేష్ భార్య సప్న ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.ఆర్థిక ఇబ్బందులతోటే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలు భర్త సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా




**వికారాబాద్ జిల్లా మార్చి 7** పరిగి డివిజన్ ప్రజాప్రతినిధులు, అధికారులకు "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పై అవగాహన సదస్సులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ దుద్దిల్లా శ్రీధర్ బాబు ,తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి







### గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ



**వికారాబాద్ జిల్లా మార్చ్ 7** పూడూరు మండల్ పరిధిలో నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సిహెచ్ జైపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.. ఈ గ్రామ సభకు గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరు టీచర్స్ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్స్ గ్రామస్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వము ప్రవేశపెట్టిన 90 రోజుల ప్రణాళికతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఈ 90 రోజుల్లో ప్రణాళిక అందరితో చర్చించడం జరిగింది. గ్రామంలో అభివృద్ధి గురించి స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి ఆయన సహకారంతో మన ప్రభుత్వం ఉంది కాబట్టి మన గ్రామానికి కావలసిన ప్రతి పనిని అడిగి గ్రామానికి తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని చెప్తున్నారు. మీరందరూ నాకు సహకరిస్తే వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను అందరికీ అందే విధంగా చూస్తానని చెప్తున్నాను.. ప్రతి పనిని మీ అందరితో కలిసి గ్రామం అభివృద్ధి పరిచే విధంగా గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దగ్గరికి తెచ్చిన వెంబడే దాన్ని నెరవేరుస్తానని చెప్తున్నాను. ముఖ్యంగా రాబోయేది ఎండాకాలం కాబట్టి ఎవ్వరికి మంచినీరు సమస్య రాకుండా నేను సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న ఎంబడే గ్రామంలో కొత్త బోర్ వేయడం జరిగింది వీధిలైట్లు వేయడం జరిగింది పైప్ లైన్ లేని దగ్గర పైప్ లైన్ వేయించాను ఇవే కాకుండా అవసరమైన చోట్లలో అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లు ఇలా ప్రతి ఒక్కటి గ్రామంలో చేస్తానని చెబుతున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాంచంద్రయ్య పాఠశాల హెచ్ఎం రఘునందన్ ఉప సర్పంచ్ ఆంజనేయులు వార్డు నెంబర్స్ గ్రామ సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుల యంత్రాంగం విస్తృతస్థాయి అవగాహన సదస్సు

**వికారాబాద్ జిల్లా మార్చి 7:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ అయిన లి"పిల్లల భద్రత మరియు డ్రగ్స్ నిర్మూలన"లిపై వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 గ్రామాల చొప్పున, జిల్లా వ్యాప్తంగా మొత్తం 80 గ్రామాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అధికారులు డ్రగ్స్ మహమ్మారి వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, యువత వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేసుకుంటున్నారో సోదాహరణంగా వివరించారు.పరిగి సబ్ డివిజన్‌లోని కొడంగల్ పట్టణంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై భారీ 2ఖ రన్‌ను ప్రారంభించారు. అనంతరం పరిగి నియోజకవర్గ పరిధిలోని మాదారం గ్రామంలో ఈగల్ టీమ్ డైరెక్టర్‌తో కలిసి ఎస్పీ గారు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. దోమ మండలంలోని దోమ, దిర్సంపల్లి గ్రామాలలో; కుల్కచర్ల, బందేన్ కిచర్ల గ్రామాలలో; మరియు చెంగోముల్ పరిధిలోని మన్నెగూడ, పుదూర్, మీర్జాపూర్ గ్రామాలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు మరియు ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించారు.తాండూరు సబ్ డివిజన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, కరణ్‌కోట్ పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో యువత కోసం ప్రత్యేకంగా వాలీబాల్ మరియు క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. యాలాల మండలంలోని రాస్నం, అగనూర్ గ్రామాలలో మరియు పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు మరియు మానవ హారాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు. వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వాకర్స్‌తో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. మోమిన్‌పేట్ మండలంలోని మేకవనంపల్లి, ఎన్కతల, మొరంగపల్లి గ్రామాల్లోని పాఠశాలలు మరియు రైతు వేదికల వద్ద ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 పై అవగాహన కల్పించారు. అలాగే నవాబుపేట మండలంలోని పుల్మామిడి, దాతాపూర్ మోడల్ స్కూల్; ధారూర్, నాగసముందర్ గ్రామాలు; కోటపల్లి, ఎన్నారం గ్రామాలు; మరియు బంట్వారం మోడల్ స్కూల్, తురుమామిడి గ్రామాలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ అవగాహన సదస్సులలో అధికారులు ముఖ్యంగా 'షీ టీమ్స్' ప్రాముఖ్యతను మరియు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడానికి ఉద్దేశించిన పోక్సో చట్టం గురించి, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామాలలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఆటపాటల వైపు మళ్లాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని సీనియర్ పోలీస్ అధికారులు, ఈగల్ టీమ్ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.








# అర్షదీప్‌ను ఆటపట్టించిన అభిషేక్



ముంబయి వాంఖడే వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో భారత్ విజయం సాధించిన ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. మార్చి 08న నరేంద్రమోదీ స్టేడియంలో టైటిల్ ఫైట్‌లో న్యూజిలాండ్‌ను ఢీ కొట్టనుంది. అయితే ఫైనల్ మ్యాచ్ కోసం భారత క్రికెట్ జట్టు ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు బయల్దేరింది. ఈ జర్నీలో టీమ్‌ఇండియా ఆటగాళ్లు అభిషేక్ శర్మ- అర్షదీప్ సింగ్ మధ్య సరదా సంభాషణ జరిగింది. దీనికి సంబంధించిన వీడియో నవ్వులు పూయిస్తుంది. సెమీఫైనల్‌లో అర్షదీప్ అంచనాలకు తగ్గట్టుగా రాణించలేదు. అతడి నాలుగు ఓవర్ల కోటాలో 51 పరుగులిచ్చి ఒకే ఒక వికెట తీశాడు. అంటే 12.80 ఎకనమీతో బౌలింగ్ చేశాడు. ఈ క్రమంలోనే అతడు మొత్తం 5 వైడ్ బాల్స్ వేశాడు. అయితే బౌలింగ్‌లో వైడ్లు వేయడంపై అభిషేక్ సరదాగా అర్షదీప్‌ను ఆటపట్టించాడు. అర్షదీప్ బౌలింగ్ చేస్తుంటే, జట్టులో ఇద్దరు వికెట్ కీపర్లు ఉండాలని అన్నాడు. టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో అభిషేక్‌ను అర్షదీప్ ఏదో అన్నాడు. దానికి బదులిస్తూ అభిషేక్, 'అర్షదీప్ నువ్వు బౌలింగ్ చేస్తుంటే మనకు ఇద్దరు వికెట్ కీపర్లు కావాలి. ఒకరు స్టంప్స్‌కు స్టయిట్‌లో ఉండాలి, ఇంకొకరు వైడ్ వద్ద కూడా కావాలి' అని నవ్వుతూ అన్నాడు. దీనికి అర్షదీప్ 'సంజు భాయ్, మనకు ఇద్దరు వికెట్ కీపర్లు కావాలా సరే ఏం ఫర్వాలేదు లే, మన జట్టులో ఇద్దరు కీపర్లు ఉన్నారు' అంటూ ఇషాన్ కిషన్‌ను చూపిస్తూ రిప్లై ఇచ్చాడు. దీనిని అర్షదీప్ తన సోషల్ మీడియా అకౌంట్ స్నాప్‌చాట్ స్టోరీలో పోస్ట్ చేయడంతో ఇది వైరల్ అయ్యింది. అయితే ఈ వరల్డ్‌కప్‌లో నిజంగానే అర్షదీప్ బౌలింగ్ ఆశించిన స్థాయిలో లేదు. సెమీస్ కంటే ముందు వెస్టిండీస్‌తో ఆడిన సూపర్ 8 మ్యాచ్‌లోనూ అతడి బౌలింగ్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. ఆ మ్యాచ్‌లో 4 ఓవర్లు బౌలింగ్ చేయగా, 43 పరుగులు ఇచ్చాడు. ఇందులో ఒక్క వికెట్ కూడా లేదు. అలాగే అతడు సంధించిన బంతుల్లో 7 వైడ్‌గా వెళ్లడం గమనార్హం. ఈ లెక్కన అర్షదీప్ ఆడిన చివరి రెండు మ్యాచ్‌ల్లోనే మొత్తం 12 వైడ్ బాల్స్ వేశాడన్నమాట! కాగా, ప్రస్తుత వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో అర్షదీప్ ఏడు మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టాడు.



# చరిత్ర సృష్టించిన సంజూ శాంసన్..

టీమిండియా విధ్వంసకర ఓపెనర్ సంజూ శాంసన్ చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ రికార్డ్‌ను అధిగమించాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు మాత్రమే ఆడిన సంజూ శాంసన్.. 16 సిక్స్‌లు బాదాడు. తద్వారా రోహిత్ శర్మ పేరిట ఉన్న 15 సిక్స్‌ల రికార్డును అధిగమించాడు. ఇంగ్లండ్‌తో గురువారం వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ 7 సిక్స్‌లు కొట్టడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు. లీగ్ దశలో నమీబియాతో ఒక మ్యాచ్ ఆడిన సంజూ శాంసన్.. సూపర్-8లో జింబాబ్వే, వెస్టిండీస్‌పై బరిలోకి దిగాడు. నమీబియాతో మ్యాచ్‌లో మూడు సిక్స్‌లు బాదిన సంజూ.. జింబాబ్వేతో రెండు, వెస్టిండీస్‌పై నాలుగు సిక్స్‌లు కొట్టాడు. రోహిత్ శర్మ 2024 టీ20 ప్రపంచకప్‌లో 15 సిక్స్‌లు బాది ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా.. సంజూ శాంసన్ అధిగమించాడు. సింగిల్ ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌లో సిక్స్‌లు బాదిన భారత బ్యాటర్ల జాబితాలో సంజూ శాంసన్(16) తర్వాత శివమ్ దూబే(15), రోహిత్ శర్మ(15), ఇషాన్ కిషన్(14), హార్దిక్ పాండ్యా(14), యువరాజ్ సింగ్ ఉన్నారు. ఇందులో రోహిత్(2026), యువరాజ్ సింగ్(2007) మినహా మిగతా బ్యాటర్లంతా ఈ ఎడిషన్‌లో సిక్స్‌లు బాదడం గమనార్హం. ఓవరాల్‌గా ఈ జాబితాలో ఫిన్ అలెన్ 20 సిక్సర్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. షిమ్రాన్ హెట్‌మైర్(19), ఫర్మాన్(18), నికోలస్ పూరన్(17) సంజూ శాంసన్ కంటే ముందున్నారు. న్యూజిలాండ్‌తో జరిగే ఫైనల్లో సంజూ తన జోరు కొనసాగిస్తే.. ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలవనున్నాడు. ఈ ఎడిషన్‌లో నాలుగు మ్యాచ్‌లే ఆడిన సంజూ రెండు హాఫ్ సెంచరీలతో 232 పరుగులు చేశాడు. పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటు కోల్పోయిన సంజూ.. లెఫ్ట్ రైట్ కాంబినేషన్‌లో భాగంగా అవకాశం అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు.

# 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'కి భారత్ నుంచి 'ఒకే ఒక్కడు'

2026 ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మార్చి 08న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టైటిల్ ఫైట్‌లో భారత్ - న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఐసీసీ నిర్వహించే ప్రతీ టోర్నమెంట్‌లో అత్యుత్తమంగా ప్రదర్శన కనబర్చిన ఆటగాడికి నిర్వాహకులు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు ఇస్తుంటారు. ఈ క్రమంలో ప్రస్తుత టోర్నీలోనూ ఆయా జట్ల నుంచి పలువురు ప్లేయర్లు అత్యుత్తమ ఆటతీరు కనబర్చారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా ఆయా విభాగాల్లో అద్భుతంగా ఆడి తమతమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించారు. మరికొందరైతే ఏకంగా వరల్డ్ రికార్డులు క్రియేట్ చేశారు. అయితే టోర్నీ ముగింపు దశకు చేరుకోవడంతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డుకు ఐసీసీ నామినీల పేర్లను రివీల్ చేసింది. మొత్తం 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో ఎనిమిది మంది పేర్లను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డుకు ఐసీసీ పరిశీలిస్తుంది. ఈ మేరకు షార్ట్‌లిస్ట్ చేసిన లిస్ట్‌ను శుక్రవారం రిలీజ్ చేసింది. జాబితాలో ఉన్న ప్లేయర్లను ఓటింగ్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు పేర్కొంది. మెజార్టీ ఓటింగ్ దక్కించుకున్న ఆటగాడికి ఆదివారం ఫైనల్ మ్యాచ్ అనంతరం ఈ అవార్డును ఐసీసీ అందజేస్తుంది. అవార్డుతో పాటు ప్రైజ్‌మనీ కూడా ఉంటుంది. ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్ ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. ఈ టోర్నీలో బ్యాటింగ్, బౌలింగ్ ప్రదర్శనతో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో ఇంగ్లాండ్ మొత్తం ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా అందులో ఆరింట్లో నెగ్గింది. అయితే ఆరు మ్యాచ్‌ల్లో నెగ్గిన సందర్భాల్లో నాలుగుసార్లు విల్ జాక్స్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'






అవార్డు దక్కడం విశేషం. 8 మ్యాచ్‌ల్లో 226 పరుగులు బాదగా, 9 వికెట్లు పడగొట్టాడు. పాకిస్థాన్ బ్యాటర్ షహిబ్‌జాదా ఫర్హాన్ ఈ రేస్‌లో ఉన్నాడు. అతడు ఈ టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో ఉన్నాడు. అతడు ఆరు మ్యాచ్‌ల్లో 76.60 సగటుతో 383 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. అతడు శ్రీలంక, నమీబియాతో మ్యాచ్‌ల్లో శతకాలు నమోదు చేశాడు. అయితే సింగిల్ టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు, అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్‌గానూ ఫర్హాన్ రికార్డ్ కొట్టాడు. సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు చేరడంలో కీలక పాత్ర పోషించాడు పేసర్ లుంగి ఎంగ్డి. ఈ టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో ఎంగ్డి పొదుపుగా బౌలింగ్ చేస్తూ 12 వికెట్లు నేలకూల్చాడు. టోర్నీ ఆసాంతం నిలకడగా రాణించాడు. ముఖ్యంగా కెనడాపై 4, అఫ్గానిస్థాన్‌పై ఉత్కంఠ మ్యాచ్‌లో 3 వికెట్లు దక్కించుకున్నాడు. సూపర్ 8లో భారత్‌పై వికెట్ పడగొట్టకున్నా నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 15 పరుగులే ఇచ్చాడు. సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ కూడా నిలకడగా ఆడాడు. ఎనిమిది మ్యాచ్‌ల్లో మూడుసార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు. తొలి మ్యాచ్‌లో కివీస్‌పై 86 పరుగులు బాది నాటౌట్‌గా నిలిచాడు. తర్వాత వెస్టిండీస్‌పైనా 86 రన్స్ చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం 286 పరుగులు చేశాడు. ఇక సూపర్ 8 లో భారత్‌తో మ్యాచ్‌లో జోరుమీదున్న ఇషాన్ కిషన్ వికెట్ పడగొట్టాడు. న్యూజిలాండ్ యంగ్ బ్యాటర్ రచిన్ రవీంద్ర ఈ టోర్నీలో బ్యాట్ కంటే ఎక్కువగా బంతిలోనే రాణించాడు. హిట్టర్‌గా పేరున్న రచిన్ పరుగులు తక్కువగానే చేసినప్పటికీ ఫుల్‌టైమ్ బౌలర్‌కు ధీటుగా వికెట్లు పడగొట్టి జట్టు విజయాల్లో కీలకం అయ్యాడు. తప్పక నెగ్గాల్సిన సూపర్ 8 పోరులో శ్రీలంకపై నాలుగు వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.





# హార్దిక్ పాండ్యాపై ప్రశంసల జల్లు


ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన సెమీఫైనల్ పోరులో హార్దిక్ పాండ్యా అద్భుతమైన ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇంగ్లాండ్‌పై భారత్ సాధించిన ఉత్కంఠభరిత విజయం తర్వాత టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ముఖ్యంగా ఆర్సీబీ దిగ్గజం, దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ హార్దిక్ పాండ్యాను 'బిగ్ మ్యాచ్ ప్లేయర్'గా అభివర్ణించాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం డుప్లెసిస్ మాట్లాడుతూ.. హార్దిక్ పాండ్యాలోని పోరాట పటిమను, క్లిష్ట పరిస్థితుల్లో అతను చూపించే సమయస్ఫూర్తిని కొనియాడారు. "ఒక ఆటగాడికి నైపుణ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడిని తట్టుకునే మనస్తత్వం కూడా అంతే ముఖ్యం. కొన్నిసార్లు టాలెంట్ కంటే ఆటగాడి క్యారెక్టర్‌ను బట్టి వారిని ఎంపిక చేయడం సరైన నిర్ణయం అవుతుంది. పాండ్యా అటువంటి క్యారెక్టర్ ఉన్న ప్లేయర్, అతను పెద్ద స్టేజ్ కోసమే పుట్టినట్లుగా కనిపిస్తాడు" అని డుప్లెసిస్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ తన విలువను నిరూపించుకున్నాడు. ముందుగా బ్యాటింగ్‌లో కేవలం 12 బంతుల్లోనే 27 పరుగులు (3 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసి, భారత జట్టు స్కోరును 253 పరుగుల భారీ లక్ష్యం వైపు తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర పోషించాడు. ఆ తర్వాత బౌలింగ్‌లో అత్యంత కీలకమైన సమయంలో బరిలోకి దిగి, ఇంగ్లాండ్ బ్యాటర్లు ఫిల్ సాల్ట్, సామ్ కరన్‌ల వికెట్లను తీసి ప్రత్యర్థి జట్టును ఒత్తిడిలోకి నెట్టాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ గెలుపు దిశగా సాగుతున్న సమయంలో హార్దిక్ వేసిన పెనాల్టీ ఓవర్ మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. 41 ఏళ్ల డుప్లెసిస్ మాట్లాడుతూ, కోచ్‌లు ఆటగాళ్లను ఎంపిక చేసేటప్పుడు కేవలం టాలెంట్‌ను మాత్రమే కాకుండా, వారిలో ఉన్న 'ధైర్యాన్ని' డా చూస్తారని వివరించాడు హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లు ఒత్తిడి పెరిగే కొద్దీ మరింత మెరుగ్గా రాణిస్తారని.. అటువంటి ధైర్యం, క్యారెక్టర్ ఉన్న వ్యక్తులు జట్టుకు ఎంతగానో ఉపయోగపడతారని డుప్లెసిస్ అభిప్రాయపడ్డాడు. 2024 వరల్డ్ కప్‌లోనూ భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించిన హార్దిక్ పాండ్యా.. ఇప్పుడు 2026లో కూడా అదే జోరును కొనసాగిస్తూ టీమిండియాకు ప్రధాన ఆయుధంగా మారాడు. ఈ సెమీఫైనల్ విజయంతో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. హార్దిక్ పాండ్యా ప్రదర్శన అభిమానులకు, మాజీ ఆటగాళ్లకు కూడా ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.

# ఓడిపోయినా.. చివరి వరకు పోరాడాం.!

**ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కలమ్**




టీ20 ప్రపంచకప్ రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై ఏడు పరుగుల తేడాతో టీమిండియా అద్భుత విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ కీలక మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఆటగాడు జాకబ్ బేతల్ టీం ఇండియా బౌలర్లపై చివరి వరకు ధైర్యంగా పోరాడాడు. అయితే, మ్యాచ్ చివరి దశలో భారత బౌలర్లు పరుగులను నియంత్రించడంలో, కీలక వికెట్లు తీయడంలో విజయవంతమయ్యారు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన రెండు ఓవర్లలో ఇంగ్లాండ్ బ్యాటర్లు పరుగులు రాబట్టడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. బుమ్రా ఓవర్‌లోనే జాకబ్ బేతల్ రనౌట్ అవ్వడం ఇంగ్లాండ్‌కు చావుదెబ్బగా మారింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా రెండు వికెట్లు తీయడమే కాకుండా, సెంచరీ వీరుడైన జాకబ్ బేతల్‌ను రనౌట్ రూపంలో పెవిలియన్‌కు పంపడంలో కీలక పాత్ర పోషించాడు. అక్షర్ పటేల్ ఫీల్డింగ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి టీం ఇండియా విజయానికి దోహదపడ్డాడు. మ్యాచ్ అనంతరం ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెక్‌కలమ్ తమ జట్టు ఓటమిపై స్పందించారు. "మేము విజయం కోసం చివరి వరకు పోరాడాం. చివరి ఓవర్లలో భారత బౌలర్లు పుంజుకోవడమే మా ఓటమికి ప్రధాన కారణం" అని ఆయన పేర్కొన్నారు. మ్యాచ్ ఆరంభంలో బ్రూక్ వదిలేసిన క్యాచ్ టీం ఇండియా భారీ స్కోర్‌కు పునాది వేసిందని, అలాగే చివరి దశలో బౌలింగ్‌లో టీం ఇండియా అద్భుతంగా పుంజుకుందని మెక్‌కలమ్ విశ్లేషించారు. వరుస విరామాలతో వికెట్లను కోల్పోవడమే కాకుండా, జాకబ్ బేతల్ రనౌట్ అవ్వడంతో మ్యాచ్ ఒక్కసారిగా మలుపు తిరిగిందని, అక్కడే తమ ఓటమి ఖరారు అయిపోయిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పరుగులు రాబట్టడం చాలా కష్టంగా మారిందని, అతని స్పెల్ తమ ఓటమిని శాసించిందని బ్రెండన్ మెక్‌కలమ్ పేర్కొన్నారు. తమ జట్టు కుర్రాడు జాకబ్ బేతల్ ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్‌ను మెక్‌కలమ్ కొనియాడారు. అతడు ఎంతటి గొప్ప ఆటగాడో మరోసారి ప్రపంచానికి తెలిసిందని మెక్‌కలమ్ అన్నారు. 250 పరుగుల భారీ లక్ష్యం ఉన్నప్పటికీ, తమ జట్టు చివరి వరకు పోరాడిందని మెక్‌కలమ్ పేర్కొన్నారు. ఓడిపోయినప్పటికీ, తమ జట్టు చూపించిన ధైర్యం చూసి తాను గర్వపడుతున్నానని తెలిపారు.



## పెద్ది.. అచ్చియమ్మ సర్ ప్రైజ్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ చిత్రం 'పెద్ది'. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఇవాళ తన 29వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం ఆమెకు వినూత్నంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఒక స్పెషల్ వీడియోను విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ 'అచ్చియమ్మ' అనే పల్లెటూరి యువతి పాత్ర పోషిస్తోంది. ఇందులో దర్శకుడు బుచ్చిబాబు తనదైన శైలిలో జాన్వీ అందాన్ని వర్ణించిన తీరు ఆకట్టుకుంటోంది. "కాటుక అక్కర్లేని ఆ కళ్లు, ముక్కుపుడక అక్కర్లేని ఆ ముక్కు.. అంటే అలంకరణ అక్కర్లేని అరుదైన చికిరియే ఈ చికిరి" అంటూ ఆయన చెప్పిన మాటలతో ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రామ్ చరణ్ సరసన జాన్వీ నటిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే చివరి దశకు చేరుకున్న ఈ సినిమా షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు

### రామ్ చరణ్ స్పెషల్ బర్త్ డే విషెస్

షూటింగ్ సమయంలో చరణ్, జాన్వీ ఇతర టీమ్ మెంబర్స్‌తో సరదాగా గడుపుతున్న లైట్ హార్టెడ్ మూమెంట్స్ ఈ వీడియోలో హైలైట్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా చరణ్ స్పందిస్తూ.. "మా అచ్చియమ్మ, ఎంతో హుందాగా ఉండే జాన్వీ కపూర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. తన వృత్తి పట్ల ఆమెకున్న ప్యాషన్, నిబద్ధత చూడటం చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది తనకి అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని రాసుకొచ్చారు.

## 'అసభ్యకర జూమ్' కల్చర్..

### హీరోయిన్ సప్తమి పోరాటానికి శివ రాజ్‌కుమార్ మద్దతు!





నటీమణుల పట్ల కొందరు కెమెరామెన్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రదర్శిస్తున్న వైఖరిపై కన్నడ చిత్ర పరిశ్రమలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. సినిమా వేడుకల్లో నటీమణుల ప్రతిభను, వారి శ్రమను గుర్తించాల్సింది పోయి, కేవలం వారి శరీర భాగాలను అసభ్యకరంగా జూమ్ చేస్తూ వీడియోలు తీయడంపై 'కాంతార' ఫేమ్ సప్తమి గౌడ ఘాటుగా స్పందించింది. ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ ముసుగులో జరుగుతున్న ఈ "బాడీ ఆబ్జెక్టిఫికేషన్" సంస్కృతి సమాజ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కేవలం వ్యూస్ కోసం నటీమణుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ధోరణి తక్షణమే ఆగిపోవాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ అంశంలో సప్తమి గౌడకు ప్రముఖ సినీ నటుడు శివ రాజ్‌కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సోషల్ మీడియా వేదికగా ఒక ఘాటైన లేఖను విడుదల చేసిన ఆయన, మహిళలను గౌరవించడం అనేది ఒక ప్రాథమిక సంస్కారమని గుర్తుచేశారు. నటీమణులను కేవలం వస్తువులుగా చూడటం ఆపేయాలని హితవు పలుకుతూ, #ActorsNotObjects అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఈ 'జూమ్ కల్చర్'కు వ్యతిరేకంగా తన నిరసనను తెలియజేశారు. ఆయన కుమార్తె, నిర్మాత నివేదిత రాజ్‌కుమార్ కూడా ఈ గళానికి తోడై, మహిళలను కేవలం ఒక శరీరంగా చూడటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, నోరా ఫతేహి వంటి అగ్ర తారలు ఇటువంటి అసభ్యకర ఫొటోగ్రఫీపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కన్నడ పరిశ్రమ నుంచి రుక్మిణి వసంత్, ఆషిక రంగనాథ్, దివ్య స్పందన వంటి నటీమణులు కూడా సప్తమికి బాసటగా నిలుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. సెలబ్రిటీల వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రస్తుతం పరిశ్రమలో బలంగా వినిపిస్తోంది.

## పుకార్లకు మరింత బలం...

### ఒకే కారులో వచ్చిన విజయ్, త్రిష





తమిళ సినీ పరిశ్రమలో దశాబ్దాలుగా వెలుగొందుతున్న నటుడు, టీవీకే పార్టీ అధినేత విజయ్, ప్రముఖ నటి త్రిషల మధ్య ఉన్న ఏదో ఉందంటూ వస్తున్న పుకార్లు ఇప్పుడు మరోసారి కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. తన భర్తకు ఒక నటితో సంబంధం ఉందంటూ విజయ్ భార్య సంగీత ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి తరుణంలో, చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్-త్రిష జంట ఒకే కారులో కలిసి రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ప్రముఖ నిర్మాత కల్పతి ఎస్. సురేశ్ కుమారుడి వివాహ వేడుకకు తమిళ చిత్ర పరిశ్రమకు చెందిన దిగ్గజాలంతా హాజరయ్యారు. అయితే, అందరి కళ్లు మాత్రం విజయ్, త్రిషలపైనే నిలిచాయి. వారిద్దరూ కలిసి ఒకే కారులో రావడం, వేడుకలో పక్కపక్కనే కూర్చుని సందడి చేయడం చూసిన వారంతా వారి మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమేనా? లేక అంతకు మించి ఏమైనా ఉందా? అనే చర్చలు మొదలుపెట్టారు. గతంలో వీరిద్దరూ 'ఘిల్లి', 'తిరుపాచి', 'కురువి', 'లియో' వంటి చిత్రాల్లో కలిసి నటించారు. అప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఏదో ఉందనే ఊహాగానాలు ఉన్నప్పటికీ, ఎప్పుడూ ఇలా బహిరంగంగా ఒకే కారులో కనిపించిన దాఖలాలు లేవు. విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ వివాదాలు నడుస్తున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. గత డిసెంబర్‌లోనే విజయ్ భార్య సంగీత విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడిస్తూ, తన భర్తకు ఒక నటితో అనుబంధం ఉందని చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద తుపానును సృష్టించాయి. ప్రస్తుతం ఈ విడాకుల కేసు చెంగల్పట్టు కుటుంబ న్యాయస్థానంలో



## పెళ్లి పీటలు ఎక్కబోతున్న హీరో బెల్లంకొండ శ్రీనివాస్

వధువు వివరాలను గోప్యంగా ఉంచిన వైనం యాక్షన్ చిత్రాలతో వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల మార్చి 8న ఆయన నిశ్చితార్థ వేడుక జరగనుంది. గత కొన్నేళ్లుగా ఒక యువతితో ప్రేమలో ఉన్న శ్రీనివాస్, ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో తన స్నేహితురాలిని పెళ్లాడబోతున్నాడు. ఈ వేడుకను అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో చాలా ప్రైవేట్‌గా నిర్వహించనున్నట్లు సమాచారం. వధువు వివరాలను ప్రస్తుతానికి గోప్యంగా ఉంచారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ వార్త బయటకు రావడంతో బెల్లంకొండ అభిమానులు సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు తెలుపుతున్నారు.



## శ్రీరామ నవమి కానుకగా...

'కోర్ట్' చిత్రంతో మెప్పించిన హర్ష్ రోషన్, శ్రీదేవి జంట మళ్లీ 'బ్యాండ్ మేళం' అంటూ ఆడియెన్స్ ముందుకు రానుంది. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని మార్చి 26న రిలీజ్ చేయబోతోన్నారు. 'బ్యాండ్ మేళం' టీజర్, ట్రైలర్, మాస్ పెప్పీ సాంగ్ 'తిప్పు కుం టున్నావ్', మంచి మెలోడీ సాంగ్ 'పల్లెలోని సందల్లన్ని మీవే' వంటివి ఆడియెన్స్‌లో సినిమా పట్ల అంచనాల్ని పెంచేసింది. యూత్ ఆడియెన్స్‌లో ఇప్పటికే మంచి అంచనాలను సృష్టించిన ఈ చిత్రం శ్రీరాముడి ఆశీస్సులతో శ్రీరామ నవమి సందర్భంగా రిలీజ్ కాబోతోంది. మార్చి 26న ఈ సినిమాని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేశారు.

## 'కన్నప్ప' బ్యూటీ సైలెంట్ గా షాక్

'కన్నప్ప' చిత్రంతో ప్రీతీ ముకుందన్ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన బ్యూటీ. అప్పటికే టాలీవుడ్ లో 'ఓం బీం భుష్ 'అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చినా? ఆ సినిమా రీచ్ అవ్వకపోడంతో ప్రీతీ పేరు ఎక్కడా బయటకు రాలేదు. అలాగని 'కన్నప్ప' హిట్ చిత్రం కాదు. మంచు ఫ్యామిలీ సినిమా కావడం సహా పాన్ ఇండియాలో పెద్ద ఎత్తున ప్రచారం దక్కడంతో? ప్రీతీ ముకుందన్ పేరు టాలీవుడ్ లో సంచలనంగా మారింది. నెమలి పాత్రలో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అందం, అభినయంతో మంత్ర ముగ్దుల్నిచేసింది. ఆ తర్వాత మళ్లీ మరో తెలుగు సినిమాలో ఛాన్స్ అందుకోలేదు. కానీ ఈ బ్యూటీ చాప కింద నీరులా బాలీవుడ్ లో కూడా విస్తరిస్తుంది. ఏకంగా ఓ సినిమా షూటింగ్ ని సైతం క్లైమాక్స్ కు తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేసింది. ఇంతకీ ఏంటా సినిమా అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా మృగ్ దీప్ సింగ్ లాంబా 'నాగ్జిల్లా' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్లగా చాలా మంది భామల్ని పరిశీలించారు. కానీ ఎవర్ని ఎంపిక చేసారు ? అన్నది మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. దీంతో హీరోయిన్ స్థానం ఇంకా ఖాళీగానే ఉందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆ స్థానంలో ప్రీతీముకుందన్ ఎంపిక చేసి సైలెంట్ గా షూటింగ్ కూడా పూర్తి చేస్తున్నారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందిఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించి కీలకమైన సన్నివేశాలు పూర్తి చేసారు. మరో ఏడు రోజుల పాటు షూటింగ్ కు హాజరైతే ఆమె పార్టు పూర్తవుతుంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com